ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 74343

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!
మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు • సికింద్రాబాదు • విజయవాడ • విశాఖపట్నం • గుంటూరు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123292

డా॥అబ్దుల్ హక్ క్రైస్తవసువార్తకూటములు
ఏప్రిల్ 18-23, 1972
స్థలము : ఎ. బి. యం. గర్ల్స్ హైస్కూలు కాంపౌండులో నెల్లూరు
ముఖ్య ఉపన్యాసకులు : డా॥ అబ్దుల్ హక్, ఎం. ఎ., పి. హెచ్. డి.
కూటములు ప్రతి ఉదయం 7-30 గంటలకు ప్రారంభం
ప్రతి రాత్రి 6-00 గంటలకు ప్రారంభం
రండి! వినండి! రక్షణ పొందండి!
రెవ. దానం ఇశ్రాయేలు, చైర్మన్, పబ్లిసిటీ కమిటీ
బి. జె. దేవమణి, జనరల్ సెక్రటరి

సంపుటి 12 :: సంచిక 285 | విజయవాడ, ఏప్రిల్ 18, 1972 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

హైఫాంగ్ రేవుపై అమెరికా విమానదాడులకు మాస్కో నిరసన

ఇండో-చైనా ప్రజలకు పూర్తి సహాయం చేయగలమని రష్యా హామీ

బాంబింగ్‌ను నిలిపి పారిస్ శాంతి చర్చలు పునః ప్రారంభించాలని హానోయ్ విజ్ఞప్తి

ఆదివారం దాడులలో కొన్ని వందలమంది పౌరులు మరణించినట్టు ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 17— ఉత్తర వియత్నాంపైన, ముఖ్యంగా హైఫాంగ్ రేవుపైన అమెరికా విమాన దాడులకు సోవియెట్ యూనియన్ నిన్న తీవ్ర నిరసన తెలిపింది.

అమెరికా విమాన దాడులలో హానోయ్, హైఫాంగ్‌లలో వందలాది పౌరులు మరణించినట్టు ఉత్తర వియత్నాం వెల్లడించింది.

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను వెంటనే నిలిపి, పారిస్ శాంతి చర్చలను పునఃప్రారంభించాలని ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు క్వాన్ థియూ నేడు విజ్ఞప్తి చేశారు.

హానోయ్, హైఫాంగ్‌లపై అమెరికా విమానదాడులను ఉత్తర వియత్నాం నేడు తీవ్రంగా నిరసించింది.

పారిస్‌లో శాంతి సంప్రతింపులను విచ్ఛిన్నం చేయడానికి అమెరికా ఈ చర్యకు దిగినట్టు ఉత్తర వియత్నాం ఆరోపించింది.

నిటుబడిన అమెరికా సైలెంట్ గత అప్పర్లను ఎత్తివేత వారికి ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ ప్రతినిధి పూనించుచూ అమెరికా విమానదాడి 1954 జెనీవా ఒప్పందానికి వ్యతిరేకమని అన్నాడు.

వియత్నాం శాస్త్రీయ విభవ ప్రదర్శన సూచించిన ఎలా అంశాల సమర్పణం ప్రాతినిధి కప్పై సంప్రతింపులకు అమెరికా సిద్ధంగా లేదని ఈ దాడులవలన తేలిందని, ప్రపంచ ప్రజాభిప్రాయానికి అమెరికా ప్రజల అభిప్రాయానికి ఇది ఒక సవాలు అని ఆయన అన్నాడు.

సర్వసత్తాక ప్రతిపత్తిగల ఒక దేశంపై దుడ్రమణగా ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నాడు.

హానోయ్, హైఫాంగ్‌పై అమెరికా విమానాలు రాకెట్లతో సహా పెక్కు రకాల బాంబులను పౌర నివాస ప్రాంతాలపై వేశాయని ఉత్తర వియత్నాం నేడు ఆరోపించింది.

సోవియెట్ సరఫరా రకాలా నౌక "సింపరీ పోరి"పై కూడా విమానదాడి జరిగిందని, ఒక అధికారి గాయపడినారని ఉత్తర వియత్నాం వెల్లడించింది.

హైఫాంగ్‌పై రెండవ పర్యాయం దాడి జరిగిందని కూడా ఉత్తరవియత్నాం వెల్లడించింది.

అమెరికా విమానాలు నిన్న ఉదయం 9.30 గంటలకు హానోయ్‌పై దాడి జరిపాయి.

చీకటి మాటున అమెరికా విమానాలు హైఫాంగ్‌పై దాడి జరిపాయని, నివాస ప్రాంతాలను నిర్వంసం చేసే బాంబులను ఉక్కు ముక్కలను దూర ప్రాంతాలకు కూడా విసిరివేసే బాంబులను 20 ఎం. ఎం. పిరంగులను జన నివాస ప్రాంతాలపై అమెరికా విమానాలు ప్రయోగించాయి.

నిన్న అమెరికా విమానాలు మూడుమిగ్ విమానాలను కూల్చివేశాయి. దానితో మొత్తం 119 విమానాలను కూల్చడం జరిగిందని అమెరికా వైమానికదాడులు అన్నారు.

అమెరికాకు సోవియెట్ యూనియన్ తీవ్ర నిరసన

ఉత్తర వియత్నాంపై, ముఖ్యంగా హైఫాంగ్ రేవుపై అమెరికా విమానాలు నిన్న దాడి చేసినందుకు సోవియెట్ యూనియన్ అమెరికాకు తీవ్ర నిరసన తెలిపింది

మాస్కోలోని అమెరికారాయబారి జాకోబ్ బీమ్‌ను రష్యా విదేశాంగ కార్యాలయానికి పిలిపించి ఉత్తర వియత్నాంపై విమాన దాడులకు నిరసన తెలిపారు.

వెంటనే విమాన దాడులను నిలిపివేయాలని సోవియెట్ యూనియన్ అమెరికాను కోరింది. టాస్ వార్తాసంస్థ అధికార ప్రకటనను విడుదల చేసింది.

అమెరికా కొత్తగా జరిపిన దురాక్రమణ కార్యకలాపాలు ఇండోచైనా ప్రజలలో తీవ్ర నిరసనను రేకెత్తించాయని టాస్ వార్తాసంస్థ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

అమెరికా చర్యలను సోవియెట్ ప్రజలు ఆగ్రహావేశాలతో నిరసిస్తున్నారని ఆ ప్రకటనలో వుంది.

సామ్రాజ్యవాద దురాక్రమణ ప్రతిపాదనకు ఇండోచైనాలోని "వీరోచిత పంతుకు" సోవియెట్ యూనియన్ అవసరమైన పూర్తి సహాయాన్ని అందజేయగలదని హామీ నిచ్చారు

సంప్రతింపులద్వారా మాత్రమే ఇండోచైనా సమస్యను పరిష్కరించడం సాధ్యపడగలదని, లేదనిచో ఈ సమస్యను పరిష్కరించలేరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతి చర్చలను హానోయ్ విజ్ఞప్తి

పారిస్, ఏప్రిల్ 17— ఉత్తర వియత్నాంపై విమానదాడులు ఉధృతమవుతున్నప్పటికీ పారిస్ శాంతిచర్చలను తిరిగి ప్రారంభించవలసి ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు క్వాన్ థియూ నేడు విజ్ఞప్తి చేశారు.

అమెరికన్ విమానదాడులను వెంటనే విరమించాలని ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు చెప్పాడు

పారిస్ శాంతి చర్చలు పునః ప్రారంభం కావడం అత్యవసరమని ఆయన చెప్పారు.

తమ దేశంపై అమెరికా దాడులు విరమించి, పారిస్ శాంతి చర్చలు తిరిగి ప్రారంభిస్తే, రహస్య సంభాషణలు ప్రారంభం కావచ్చునని ఉత్తర వియత్నాం పొలిటిక్ బ్యూరో సభ్యుడు న్యూఫో పారిస్ వెళ్ళగలరని క్వాన్ థియూ అన్నారు.

ఉత్తర వియత్నాంపై యుద్ధ విస్తరణ నిలుపుదల, పారిస్ శాంతి సంభాషణలు ఒక పాలి జరగాలని ఆయన చెప్పాడు.

ఈ రెండు చర్యలు గైకొనకుండా ప్రయత్నించాలని ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు క్వాన్ థియూ నేడు విజ్ఞప్తి చేశారు.

అమెరికన్ విమానదాడులను వెంటనే విరమించాలని ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు చెప్పాడు

పారిస్ శాంతి చర్చలు పునః ప్రారంభం కావడం అత్యవసరమని ఆయన చెప్పారు.

తమ దేశంపై అమెరికా దాడులు విరమించి, పారిస్ శాంతి చర్చలు తిరిగి ప్రారంభిస్తే, రహస్య సంభాషణలు ప్రారంభం కావచ్చునని ఉత్తర వియత్నాం పొలిటిక్ బ్యూరో సభ్యుడు న్యూఫో పారిస్ వెళ్ళగలరని క్వాన్ థియూ అన్నారు.

ఉత్తర వియత్నాంపై యుద్ధ విస్తరణ నిలుపుదల, పారిస్ శాంతి సంభాషణలు ఒక పాలి జరగాలని ఆయన చెప్పాడు.

(మిగతా 3 వ పేజీలో)

అగ్నిమాపకదళం అధికారి బృందం మొన్న ఫైర్ సర్వీసెస్ దినోత్సవం నాడు తనను కలుసుకొన్నప్పుడు అగ్నిమాపక ఉద్యోగుల కుటుంబ సంక్షేమనిధికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విరాళమిస్తున్న దృశ్యం

అమెరికాలో విడాకుల తీవ్రత

వాషింగ్టన్, ఏప్రిల్ 17— అమెరికాలో 1960 తర్వాత విడాకుల సంఖ్య 80 శాతం వరకు పెరిగింది, అదేకాలంలో సంవత్సరానికి జరిగే మళ్ళీ పెళ్ళిళ్ళు కూడా నలభై శాతంకంటే అధికమయ్యాయి. ఇరవై ఏడు మొదలుకొని ముప్పయి రెండేళ్ళలోపు వయస్సుగల స్త్రీలలో దాదాపు 29 శాతం మంది విడాకులు పొందుతున్నారు. వారిలో ఇరవై శాతం మంది మళ్ళీ పెళ్ళి చేసుకొని, రెండవసారి కూడా విడాకులు ఇచ్చుకోవలసి వస్తున్నది. 1971 వ సంవత్సరంలో 768,000 విడాకులు జరిగాయి. ఇంత అధిక సంఖ్యలో జరిగిన కారణం అది సంతరించలేదు.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 17— విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది

హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 96 డిగ్రీల ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది

"హానోయ్‌పై దాడులను వెంటనే నిలిపివేయాలి"

శాంతియుత పరిష్కారానికి పారిస్ చర్చలు ప్రారంభించాలని శ్రీ స్వర్ణసింగ్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— ఉత్తర వియత్నాంపై అమెరికా వెంటనే దాడులను నిలిపి, శాంతియుత పరిష్కారానికి పారిస్ శాంతి చర్చలు తిరిగి ప్రారంభించాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు విజ్ఞప్తి చేశారు.

హానోయ్‌పై అమెరికా విమానదాడుల నిరసనపరం ఉధృతమైన వరిసిలిపై లోక సభలో ప్రత్యేకమైన చర్చసుమగిల్చి, అమెరికా ఈ దశలోనైనా ఏవేకవంతంగా వ్యవహరించగలదన్న ఆశాభావాన్ని శ్రీ స్వర్ణ సింగ్ వ్యక్తంచేశారు

మూడు గంటలపాటు జరిగిన చర్చలో అన్ని పక్షాలవారు కనిపిని ఎదిగని రీతిలో ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగును ఖండించారని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

ముఖ్యంగా గత కొద్దిరోజులలో హానోయ్ హైఫాంగ్‌పై అమెరికా బి-52 బాంబర్ల దాడిని సభలో అన్ని పక్షాలవారు నిరసించారు,

అమెరికా విమానదాడి "అత్యంత విచారకరమైన" అది శాంతియుత సంప్రతింపులను విచ్ఛిన్నం చేయడం మాత్రమేకనవి, మరింత పెద్ద పోరాటానికి దారితీయగలదని శ్రీ స్వర్ణ సింగ్ చెప్పారు.

చర్చ సందర్భంలో అన్ని పక్షాల సభ్యులు అమెరికా చర్యను తీవ్రంగా విమర్శించారు. అమెరికా అణు బాంబులను వినియోగిస్తే ప్రపంచయుద్ధం చెలరేగగలదన్న ఆందోళన సభ్యులు వెలిబుచ్చారు.

అమెరికా విమాన దాడులను తీవ్రంగా ఖండించవలసినవారే చేయగలిగిందేమీ లేదన్న దాతో శ్రీ స్వర్ణసింగ్ ఏకీభవించలేదు.

ఇస్రాయిల్, నరసింహారావులపై విజయభాస్కరరెడ్డి ఆరోపణలు

ఇటీవల జరిగిన కాంగ్రెస్ వ్యవహారాలపై విచారణ జరపాలని ప్రధానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాదు ఏప్రిల్ 17— ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అభివృద్ధి నిరోధక శక్తుల ముద్దుబిడ్డ అయ్యారని మాజీ ఆర్థిక మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడొక ప్రకటనలో ఆరోపించారు.

"కాంగ్రెస్ పార్టీనుంచి నన్ను సస్పెండ్ చేసిన వార్త, దానిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ ఇస్మాయిల్ అధికారికంగా ప్రకటించడం నాకేమీ విస్మయం కలిగించలేదు" అని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

"ప్రదేశ్ కాంగ్రెస్‌లోను, ప్రభుత్వంలోను నేడు అగ్రస్థానాలలో వున్నవారు పదునగా ఏర్పడేతరం ద్వారా తమ రాజకీయ ప్రత్యర్థులను తొలగించాలన్న ఉద్దేశంతో సిద్ధంగా వున్నారని కూడా తనకు తెలుసునని ఆయన అన్నారు.

ఆకస్మిక చర్యలు

తనకు కొత్తగా దొరికిన మిత్రుడు ఇస్మాయిల్ ద్వారా ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు తలపెట్టిన ఆకస్మిక రాజకీయ చర్యలు ప్రధానంగా—నేడు రాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలనుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ఉద్దేశించినవని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

పోతే ప్రజల కిచ్చిన వాగ్దానాలను అమలుపరచడంలో చేసిన తప్పులకు గాను ఇప్పుడు ఎవరిని బలి పశువులుగా మార్చాలా అని ముఖ్యమంత్రి, పి. సి. సి. ప్రెసిడెంట్ పెద్దకులాడుతున్నారని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పదవికి పోటీలో ఎవరి అభ్యర్థిత్వం కోసం నేను పని చేశానో ఆ వ్యక్తే—శ్రీ పి. వి. నరసింహారావు. నాపై ఈ శత్రుత్వం ఎలా ఎందుకు వహించారో నాకు ఆశ్చర్యంగా వుంది" అని శ్రీ రెడ్డి అన్నారు.

రాజకీయ చరిత్రలో సాటిలేని పద్ధతులు

"తనను పదవి పోటీలో నాయకుడుగా పదవికి వచ్చిన క్షణంనుంచి శ్రీ నరసింహారావు అనుసరిస్తున్న పద్ధతులు రాష్ట్ర రాజకీయ చరిత్రలో సాటిలేనివి" శ్రీ రెడ్డి ఆరోపించారు.

ఇటీవలి కాలంలో ఎప్పుడు చేయనంత విమర్శను శ్రీ నరసింహారావు నాయకత్వంపై సాగిస్తున్న శ్రీ విజయభాస్కరరెడ్డి, ఏవిధ దశలలో ముఖ్యమంత్రి, వారి అధ్యక్షుడు పాలన నడిపించిన తీరు కేవలం "రాజకీయ గందరగోళంగా" తయారైనదని అన్నారు.

అనేకమందిలో వీరు ఆశలు కల్పించిన వర్గాలు అనేకచోట్ల ప్రెసిడెంట్ ఇస్మాయిల్ చేశారని చెప్పబడుతున్న దౌర్జన్యరహితమైన చొకవారువ్రవంగాలు పాలన ప్రతిష్ఠనే దెబ్బతీశాయని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

ఇన్నేండుగా జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నపాలన బలానికి, ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుని రాజకీయ గారడీల మూలంగా దాగా దెబ్బతగిలిందని శ్రీ రెడ్డి ఆరోపించారు.

పి. వి. పై తీవ్రమైన ఆరోపణలు

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుపైన, ఆయన మంత్రివర్గ సహచరులపైన, ఆయన అనుయాయులపైన, కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ ఇస్మాయిల్‌పైన దాని తీవ్రమైన ఆరోపణలు వున్నాయని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

"న్యాయం అనేది అందరికీ సమంగానే వర్తించాలి. ఏ ఒక్కరికీ అధికారం మినహాయింపులు తప్పించుకోలేరు" అని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

"నిష్పాక్షిక విచారణ జరపాలి"

ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకునిచే నిష్పాక్షిక విచారణ జరిపితే అసలు వాస్తవం అంతా బయటపడుతుందని శ్రీ రెడ్డి కోరారు.

"అవును మాతమే అసలు నేర్పులు, కక్షసాధింపుదారులు. వారి గుణగణాలు" బహిర్గతం కాగలవని ఆయన అన్నారు.

చారిత్రాత్మకమైన కాంగ్రెస్ సంస్థ దశలో తాను నిర్వహించిన పాత్ర అందరికీ తెలిసినదేనని శ్రీ రెడ్డి అన్నారు.

ఆ రోజులలో ప్రధానికి వ్యతిరేకంగా అభివృద్ధి నిరోధకవర్గాలు గుమికూడుతున్న సమయంలో తాను దిల్లీ వెళ్ళి రాష్ట్రం నిర్వీర్యమవుతుందని మీ వెనకే మీకు మద్దతుగా నిలవివ్వనిదని హామీయిచ్చి వచ్చిన విషయం తనకు జ్ఞాపకమున్నదని అన్నారు.

ఆ సమయంలో ఎన్నికలలో ఏ అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా ప్రధాని పోరాడారో ఆ శక్తులే నేడు రాష్ట్రంలో కొత్త కాంగ్రెస్‌లో దొరలదారలని, వారికి ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు

మిగతా 3 వ పేజీలో

హైదరాబాద్ విద్యార్థి నాయకుని హత్య కేసు

దర్యాప్తు ముగిసినట్టు డి. ఐ. జి. వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 17— ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు శ్రీ కొర్రి రెడ్డి హత్యలో నిందితులను దాదాపు దాదాపు మందిని హత్య జరిగిన పక్షం రోజుల గడువులో అరెస్టు చేయడం జరిగిందని. కేసుకు సంబంధించిన దర్యాప్తు దాదాపు పూర్తి చేయడం కూడా జరిగిందని హైదరాబాద్ రేంజ్ డి ఐ జి శ్రీ శ్రీనివాసన్ నేడు ఎత్తి కలవారికి తెలియజేశారు.

మరో ఎ. బి. జి శ్రీ ఎం. వి. నారాయణరావు కూడా ప్రెస్ కాన్ఫరెన్సుకు హాజరైనారు. హత్యలో ముఖ్యపాత్రధారులుగా అనుమానించబడుతున్న సూర్యప్రకాష్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, రవీంద్రరెడ్డిలను అరెస్టు చేయడంలో ఇంతవరకు అరెస్టు అయిన వారి సంఖ్య ఎక్కువ పెరిగింది.

హత్యతో సంబంధం కలిగివున్న ఇతర అనుమానితులను కూడా వెంటనే అరెస్టు చేయబడుతున్నట్లు శ్రీ శ్రీనివాసన్ తెలియజేశారు.

హత్యకు ఉపయోగించబడినట్టు చెప్పబడుతున్న కత్తులు, అరెస్టు కాబడిన లక్ష్మణ్ సింగ్ వద్దనుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని కూడా ఆయన తెలియజేశారు.

అరెస్టు కాబడిన ఎనుగురిలో "పల్లు" అను వ్యక్తి విద్యార్థి కాదు. హత్య జరిగిన 72 గంటలలో దర్యాప్తు దాదాపు పూర్తి చేయడం జరిగింది

నేడు అరెస్టయిన ముగ్గురు జయప్రకాష్, రవీంద్రరెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డిని ఈ సాయంత్రంలోగా జ్యూడిషియల్ కస్టడీలోకి తీసుకోవడం జరుగుతుంది

హత్యకు దారితీసిన పూర్వాపరాలను శ్రీ శ్రీనివాసన్ వివరిస్తూ, యూత్ కాంగ్రెసు విద్యార్థులకు, విద్యార్థి పరిషత్ వారికి మధ్య గత రెండు సంవత్సరాలుగా వైషమ్యాలు పెరుగుతున్నట్లు తెలుస్తున్నదని చెప్పారు.

ఈ హత్య ముందువేసుకున్న పథకంగా కనిపించడంలేదు. అని శ్రీ శ్రీనివాసన్ పేర్కొంటూ, తనకు దగ్గరలో వే పోలీసులు

(మిగతా 3 వ పేజీలో)

చంద్రమండలం దిశగా పయనిస్తున్న అపోలో-16

చంద్ర శకటం "ఓరియన్"తో జయప్రదంగా మాతృనౌక "కాస్పర్" అనుసంధానం

రోదసీ కేంద్రం—హ్యూస్టన్, ఏప్రిల్ 17— అపోలో-16 రోదసీ వీరులు చంద్రునివైపుగా నేడు దూసుకుపోతున్నారు. అపోలో-16 యాత్ర చంద్రమండలంలోని పర్వతాలకు మానవుడు తలపెట్టిన తొలి యాత్ర. ఈ రోజు తెల్లవారుజామున అపోలో-16 మాతృనౌకకు, చంద్ర శకటానికి అనుసంధానం కూడా జయప్రదంగా సాగడంతో రోదసీ యాత్రికుల ప్రయాణం నిరాటంకంగా నిర్దేశిత మార్గంలో సాగుతున్నది.

అపోలో-16 భూమికి 60 వేల కిలోమీటర్ల దూరంలో వున్నప్పుడు స్వల్పమైన అవాంతరం ఎదురయింది. చంద్ర శకటం "ఓరియన్" రేకు పెచ్చులు పెచ్చులు ఊడుతున్నట్టు పెద్దగా ఎవో ద్రవపదార్థం ఒక రంధ్రం గుండా విడుదలవుతున్నట్టు కనబడగానే మిషన్ కమాండర్ యంగ్ చంద్రశకటం పైలట్ డ్యూక్‌ల వెంటనే అందులోకి వెళ్ళి తనిఖీ చేశాడు

"ఓరియన్"లోని ఇంధనం టాంకులో ఎక్కడో చిల్లిపడినట్టు భావించగానే రోదసీ యాత్రికులు వెంటనే తనిఖీ ప్రారంభించారు ఈ తనిఖీ అపోలో-16 భూమినుంచి బయలుదేరిన ఎనిమిది గంటలలోనే అవసరమైంది

కాని పరిశీలించిన పిదప "అంతా సవ్యంగానే వుంది. భయపడేదేమీ లేదు" యంగ్, డ్యూక్ భూమిపైన మిషన్ కంట్రోల్‌కు వర్తమానం పంపారు.

అపోలో-16 ఈ ఉదయం భారత కాలమానం ప్రకారం 10-25 గంటలకు భూమినుంచి 99,198 కిలోమీటర్ల దూరంలో వుంది. భూమి గురుత్వాకర్షణమంది తప్పించుకోవేందుకు జరిపిన పెనుగులాటవల్ల అపోలో-16 వేగం గంటకు 8,764 కిలోమీటర్లకు తగ్గింది

చంద్రశకటంతో అపోలో-16 నౌక అనుసంధానం

హ్యూస్టన్, ఏప్రిల్ 17— అపోలో-16 మాతృనౌక "కాస్పర్" మొదటి ప్రయత్నంలోనే చంద్రశకటం "ఓరియన్"తో జయప్రదంగా అనుసంధానం పొందింది.

"ఈ కార్యక్రమం ఎట్టి ఒడుదుడుకులు లేకుండా సక్రమంగా జరిగినట్టు కనిపించిన"దని హ్యూస్టన్‌లోని రోదసీకేంద్రం అధికారుల వ్యాఖ్యానించారు.

అనుసంధానం పూర్తి అయిన వెంటనే మాతృనౌక పైలట్ థామస్ మాటింగ్లీ "ఓకె. ఓరియన్ మన అందుకున్నాం" అన్నారు.

భూకక్ష్యంనుంచి విడివడి చంద్రునిదిశగా ప్రయాణం

అపోలో-16 మూడవ దశ యింజన్‌ను మరల ప్రేల్చుకోవడంద్వారా రోదసీ వీరులు యంగ్, డ్యూక్, మాటింగ్లీ భూకక్ష్యనుంచి విడివడి చంద్రమండలంవైపుగా ప్రయాణం సాగిస్తున్నారు.

కక్ష్యనుంచి విడివడి చంద్రునివైపుగా ప్రయాణం సాగించడం పరిపాటిగా అపోలో-16 కు అంతకుముందు గ్రౌండ్ కంట్రోల్ నుంచి ఆదేశాలు వెళ్ళాయి.

చంద్రునివైపుగా దూసుకువెడుతున్నప్పుడు తమ చంద్ర శకటంనుంచి పైకి ఎత్తవలసినదానికి ద్రవ పదార్థం ఏదో విడుదలయినట్టు దీనికి కారణమేమిటో పరిశీలించాలని అపోలో-16 యాత్రికులకు గ్రౌండ్ కంట్రోల్ ఆదేశించింది.

కేప్‌కెనెడీ కేంద్రంనుంచి ప్రయోగం అంతా సవ్యంగా జరిగిన తదుపరి రోదసిలో తొలిసారిగా ఎదురైన సమస్య ఇది.

బహుశా అక్సిజన్ కేలియమ్ లిథా పీడవున్న టాంకులో ఎర్పడిన లీకేజివల్లనే ఈ సమస్య తలెత్తివుండవచ్చునని మిషన్ కంట్రోల్ తెలిపింది.

అప్పుడు డ్యూక్, యంగ్ చంద్రశకటంలో ప్రవేశిస్తుండగా, చెలరేగిన తెమెరా తీసుకొని, క్రింద మిషన్ కంట్రోల్‌కు అసలు సమస్య ఏమిటో చూపడలవేందిగా మాతృనౌక పైలట్ మాటింగ్లీని ఆదేశించడం జరిగింది.

చంద్రశకటంలోని ఒక రంధ్రంనుంచి గోదుమ వర్ణపు పదార్థాలేవో బయటకు విడుదలయినట్టు కనబడిందని మిషన్ కమాండర్ యంగ్ చెప్పారు.

అపోలో కిటికీలనుంచి బయటకుచూస్తూ దాటవేగంతో ఈ పదార్థాలు బయటకు వెడువడినట్టు అయిన తెలిపారు.

చంద్రశకటం నుంచి ఎవో ద్రవపదార్థాలు బయటకు వెడువడుతున్నవని క్రిందనుంచి మిషన్ కంట్రోల్ హెచ్చరించగా చంద్ర శకటంలో ప్రవేశించి తనిఖీ చేసిన ఇద్దరు రోదసీ యాత్రికులు తిరిగి "అంతా సవ్యంగానే వుంది"ని వర్తమానం పంపారు.

చంద్రమండలంవైపున్న పర్వతాలకు అపోలో-16 తలపెట్టిన యాత్రలో, రెండు ప్రధాన సమస్యలకు సమాధానాలు లభించగలవని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.

చంద్రమండలం ఉపరితలం 80 శాతం ఆక్రమించుకొని వున్న, మిట్టపల్లాలతో నిండిన పర్వత ప్రాంతాలు ఎలా ఏర్పడ్డాయి.

ఇంతకుముందు చంద్రమండల సాగరాలనుంచి, తీరాలనుంచి తీసుకువచ్చిన శిలలన్నా ఈ పర్వతశిఖరాల రిన్నమైనవా?.

ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలు, భూమికి విశ్లేషమైన ఉపగ్రహంగా వున్న చంద్రమండలం మొదట 150 కోట్ల సంవత్సరాలలో ఎలా రూపొందిందన్న విషయమై వచ్చినదిక్కుసమస్యకు పరిష్కరించడంలో సహాయపడగలవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

అదా యాత్రలో రోదసి యాత్రికులు ఎన్నుకుని దిగబోతున్న పర్వతప్రాంతం 1969 లో అపోలో-11 దిగినచోటుకు 370 కిలోమీటర్ల దక్షిణంగావున్న "ప్రశాంత సముద్రా"నికి 7,600 అడుగుల ఎత్తుగావుంటుంది.

అపోలో-16 ప్రయోగాన్ని తన్ను ప్రెసిడెంట్ నిక్సన్ టెలివిజన్ ద్వారా దర్శించారు. రోదసీ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

1972 ఏప్రిల్ 18 మంగళవారం
శ్రీ విరోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి
పంచమి: ఉ॥ 9_14 మృగశిర: మ॥ 12_30
వర్జ్యం: రా॥ 8_35 నుంచి 10_07 వరకు

1972 ఏప్రిల్ 19 బుధవారం
శ్రీ విరోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధ షష్ఠి
షష్ఠి: ఉ॥ 7_28 అర్ద్ర: మ॥ 11_36
వర్జ్యం: రా॥ 11_32 నుంచి 1_07 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మహా ప్రమాదం

ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని ప్రెసిడెంట్ నిక్సన్ మరొక సారి సన్నిహితం చేస్తున్నారా?

1971 డిసెంబర్‌లో తమ నౌకా దళాన్ని ప్రెసిడెంట్ నిక్సన్ బంగాళాఖాతంలోకి పంపించినప్పుడు నాటి ఇండో_పాకిస్తాన్ యుద్ధం ప్రపంచ యుద్ధంగా మారగల ప్రమాదం ఎంత కొద్దిలో తప్పిపోయిందో సుప్రసిద్ధ పత్రికా రచయిత మిస్టర్ యాండర్సన్ వివరించి ఎంతోకాలం కాలేదు. తిరిగి ఇంతలోనే హైఫాంగ్ హార్బర్‌పై పెద్దపెట్టున విమానాల దాడిని జరిపించడంద్వారా ప్రెసిడెంట్ నిక్సన్ ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని తిరిగి సన్నిహితం చేస్తున్నట్లు ఆందోళనచెందవలసి వస్తున్నది.

పెక్కేళ్ళుగా కొనసాగుతున్న వియత్నాం యుద్ధంలో హైఫాంగ్ హార్బర్‌పై విమానాల దాడి జరగడం ఇదే ప్రథమం. ఒక్క మిస్టర్ బారీ గోల్డ్‌వాటర్ తప్ప, అమెరికన్ రాజకీయ ప్రముఖు లందరు ఈ నౌకాశ్రయంపై విమానాల దాడులకు పూర్తిగా వ్యతిరేకులే. ఇట్టి దాడులవల్ల ఈ హార్బర్‌లోని సోవియెట్ నౌకలు దెబ్బతినగల ప్రమాదం వున్నది. ఆ పని జరిగితే, దాని పరిణామాలు అతి తీవ్రమైనవి కావచ్చు. అవి వియత్నాం యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చవచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే వెనకటి అమెరికన్ ప్రెసిడెంట్ మిస్టర్ లిండన్ జాన్సన్ హైఫాంగ్‌పై దాడికి ఎంతమాత్రం సమ్మతించలేదు

మిస్టర్ జాన్సన్ చూపించిన ఈ సంయమనానికి స్వస్తిచెప్పి, హైఫాంగ్‌పై విమానాల దాడిని జరిపించిన ప్రెసిడెంట్ నిక్సన్ రేపో మాపో వియత్నాం యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగానికి నిర్ణయించబోరని గట్టిగా అనుకోలేము. నిజానికి నిన్న జరిగిన హైఫాంగ్ ముట్టడి అణ్వస్త్రాల ప్రయోగానికి ఒక మెట్టు మాత్రమే తక్కువని అప్పుడే కొందరు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

వియత్నాం యుద్ధంనుంచి అమెరికాను తప్పించాలని ప్రెసిడెంట్ నిక్సన్ తాపత్రయపడుతున్న మాట నిజం. దీన్ని సాధించలేకపోతే, రెండవ సారి తాను ప్రెసిడెంట్‌గా ఎన్నికకాగల అవకాశాలు సన్నగిలవచ్చునని ఆయన భావిస్తున్నా రనడం కూడా నిజమే. ఈ విషయంలో విజయాన్ని సాధించడం ఆయన ఇటీవల జరిపిన పీకింగ్ యాత్ర ఉద్దేశాలలో అతి ముఖ్యమైనట్టిది.

పీకింగ్ చర్చల సందర్భంలో వియత్నాం విషయంలో రహస్య నిర్ణయాలు ఏవో కొన్ని జరిగివుండవచ్చునని కొందరు సూచించారు. ఈ సూచనలో ఏపాటినిజం వున్నదో మనకు తెలియదు. ఏమైనా ఒకటిమాత్రం నిశ్చయం. ప్రెసిడెంట్ నిక్సన్ పీకింగ్‌యాత్ర ప్రత్యక్ష ఫలితంగానే వియత్నాం యుద్ధం మరింత తీవ్ర రూపాన్ని ధరించడం, అన్‌లాక్ కమ్యూనిస్టు సేనల పైవసం రావడం, సైగాన్‌కే ప్రమాదం సంఘటించడం_ఇన్ని జరిగాయి.

తాను ఒక ఫలితాన్ని ఆశించగా అందుకు పూర్తిగా భిన్నమైనది సిద్ధించడం ప్రెసిడెంట్ నిక్సన్‌కు క్రోధావేశాలను కలిగించి వుండవచ్చు. ఆ క్రోధావేశాలవల్లనే ఆయన హైఫాంగ్ హార్బర్‌పై దాడికి ఉత్తరువు చేసి వుండవచ్చు. ఇదే నిజమైతే, క్రోధావేశాలతో ఇటి తీవ్ర చర్యగైకొనడం అమెరికాను పోలిన ఒక అగ్ర రాజ్యాధినేతకు ఎంతమాత్రం తగదని చెప్పక తప్పదు.

హైఫాంగ్ రేవుపై దాడి జరిపినప్పుడు దానితో కొన్ని సోవియెట్ నౌకలు లంగరు వేసివున్నవట. దాడిలో అవి నష్టపడినవేమో దీన్ని ప్రభుత్వ పేరిట (17వ తేదీ పోటు వారం మధ్యాహ్నం వున్నందు గంటలను) మాకు తెలియదు. అవి నష్టపడివుండే మాత్రం. దాని పరిణామాలు ప్రపంచానికి అతి విషమమైనవి కావడం తథ్యం.

వియత్నాం యుద్ధంలో అమెరికన్ ప్రజలకు విసుగెత్తిపోయింది. దానినుంచి తాము పూర్తిగా తప్పుకోవాలని వారు ప్రగాఢంగా కాంక్షిస్తున్నారు. ఎప్పుడో కాదు, ఒకవైపున హైఫాంగ్‌పై అమెరికన్ విమానాల దాడి సాగుతుండగా, మరొకవైపున వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ సమ్యుఖంలో వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపినందుకు మూడు వందల మందిని అరెస్టుచేయడం జరిగింది. అమెరికా ప్రజలతో పాటు ఆసియావాసులు కూడా వియత్నాం నుంచి అమెరికా ఉపసంహరణనే ప్రగాఢంగా వాంఛిస్తున్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్ భయపడినట్టు పాకిస్తాన్ విచ్ఛిత్తి వల్ల సూర్యచంద్రులు గతి తప్పలేదు; నక్షత్రాలు వాలలేదు ఇతర విపరీతాలేవీ సంభవించలేదు. పైపెచ్చు, అందువల్ల ఏడు కోట్ల మందికి నరహంతల బారినుంచి రక్షణ లభించింది. తమ జీవితాలను తాము దిద్దుకొనడానికి వారికి అవకాశం లభించింది. మొత్తం వియత్నాం కమ్యూనిస్టు పాలనకిందికి పోయినా, ఇదేవిధంగా కీడుకు బదులు మేలే కలగవచ్చు. ఇంతేకాక కమ్యూనిస్టుచైనా ప్రెసిడెంట్ నిక్సన్ కంటికి ఒక భూతల స్వర్గంగా ఈనాడు కనబడుతున్నప్పుడు, కమ్యూనిస్టు వియత్నాం నరకకూపం ఎందుకు కావలెనో ఆయనకే తెలియాలి.

ఇటీవల ఇండియా విషయంలోవలె ఇప్పుడు వియత్నాం విషయంలో ప్రెసిడెంట్ నిక్సన్ విజ్ఞతారహితంగా వ్యవహరిస్తున్నారు. ఇదే ధోరణిలో ఆయన మరింత ముందుకు సాగితే, ప్రపంచ యుద్ధ ప్రజ్వలన తప్పకపోవచ్చు.

రోమ్ సమీపంలో విమాన ప్రమాదం: 15 మంది మృతి

రోమ్, ఏప్రిల్ 17— ఇక్కడకు 80 కిలోమీటర్లు ఆగ్నేయంగాగల ఫ్రోసినోన్ సమీపంలో నిన్నరాత్రి ఒకప్రయాణీకుల విమానం కూలిపోగా ముగ్గురు స్త్రీలతో సహా 15 మంది ప్రయాణీకులు దుర్మరణం పాలయినట్లు తెలుస్తున్నది.

ఇటాలియన్ దేశీయ విమానయాన సంస్థకు చెందిన ఈ విమానం తీవ్రమైన ఉరుములు మెరుపులవల్ల కూలిపోయింది.

తమిళనాడులోని ఉదుమలపేట సమీపాన గురువయూర్ వెడుతున్న ఒక కారు ఏప్రిల్ 16వ తేదీన పాలాట్ జిల్లాలోని ఆలత్తూరు సమీపాన ఒక లారీతో ఢీకొనగా దానిలో ప్రయాణం చేస్తున్న అయిదుగురు గాయపడినట్లు త్రివేండ్రం వార్త.

నిషేధించిన మిజో ఫ్రంట్ నాయకుల విడుదల

ఎన్నికల సందర్భంలో

ఆయిజల్, ఏప్రిల్ 17— భారత రాష్ట్రంగానికి విధేయులై వుంటామని మరొకసారి సాధారణ ఎన్నికల సందర్భంలో ప్రకటించిన మిజో జాతీయ సంఘటనకు చెందిన ఏడుగురు నాయకులను మిజోప్రాంతం అధికారులు శుక్రవారం విడుదల చేశారు.

ఆయిజల్ జైలునుంచి వీరు నిన్న విడుదలయ్యారు. మిగిలిన జైళ్ళనుంచి కూడా మరి కొందరిని విడుదల చేస్తున్నారు.

అసభ్యనృత్యాల నిషేధానికి త్వరలో తమిళనాడుచే బిల్లు

మదురై, ఏప్రిల్ 17— ఎగ్జిబిషన్స్‌లో జరిగే అసభ్య నృత్యాలను, ఇంకా ఇతర గర్హనీయమైన ప్రదర్శనలను నిషేధించడానికి వ్యాయశాఖతో సంప్రతించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో బిల్లు ప్రవేశపెట్టగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న మూతనప్రాయంగా తెలియజేశారు.

వార్షిక చిత్రాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తూ ఈ నృత్యాలు తమిళనాడు సంస్కృతిని దెబ్బ తీస్తున్నాయని అన్నారు.

మిజో కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికల ప్రచారం

ప్రశాంతంగా ముగింపు

ఆయిజల్, ఏప్రిల్ 17— మిజో కేంద్ర పాలిత ప్రాంతంలో నిన్న ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసింది

మిజో కేంద్ర పాలిత ప్రాంతంలో మొత్తం 15677 మంది ఓటర్లు వున్నారు. వీరిలో పురుషులకంటె స్త్రీలు 4,883 మంది హెచ్చు. మొత్తం 156 మంది పోటీచేస్తున్నారు. వీరిలో నలుగురు స్త్రీలు.

ఈ ప్రాంతంనుంచి లోకసభకు ఒకరు ఎన్నిక కావలసివుంది. అయిదుగురు లోకసభకు పోటీచేస్తున్నారు.

శాంతియుతంగా పోలింగ్ జరగడానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు.

జనరల్ మానెక్‌షా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— భారత సైనిక సిబ్బంది ప్రధానాధికారి నిన్న సికింద్రాబాదులో, తదితర అగ్రస్థావరాలను సందర్శించి నిన్న సాయంత్రం తిరిగి ఇక్కడకు వచ్చారు.

ఆయన నిన్న సికింద్రాబాద్ చోగ్యాల్‌ను తదుపరికూడా సందర్శించారు. ఆయన చినగురి కంబోనెల్లటు సందర్శించారు.

"మొత్తం సర్వీసులను ఆపివేయడానికి సిద్ధమే"

ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఇంజనీర్స్ ఆందోళన ధోరణిపై లోకసభలో కరణ్‌సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఇంజనీర్స్ తమ పద్ధతులను మార్చుకొనకపోతే విమాన సర్వీసులను ప్రభుత్వం ఆపివేయగలదని పౌరవిమానయాన శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు లోకసభలో ప్రకటించారు.

సావధాన తీర్మానాలకు సమాధానం చెబుతూ, అధిక వేతనాలు తీసుకొంటున్న ఉద్యోగులు వని మందగింపుకుదిగితే ప్రభుత్వం సహించబోదని కూడా హెచ్చరించారు.

ప్రభుత్వం ఓర్మికి కూడా హద్దువున్నదని మంత్రి శ్రీ కరణ్‌సింగ్ పేర్కొన్నారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ ఇంజనీర్స్ పని మందగింపు కార్యక్రమాన్ని విరమించి రెండవసున్నటు తత్ఫలితంగా విమానసర్వీసులు రద్దు కావడమో, ఆలస్యంకావడమో జరుగుతున్నదని శ్రీమతి పాండ్యే, సరసన్ ఖాయ్ మెహతా, సమరేగుహ, ఎస్. కె. పంప్రదు పావధాన తీర్మానాలు తెచ్చారు.

ఈ పరిస్థితి చాలా దురదృష్టకరమైనదని, ఇంజనీర్ల దృక్పథం జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమైనదని ఆయన అన్నారు.

కోర్కెలను మధ్యవర్తి పరిష్కారానికి నివేదించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ప్రభుత్వం తెలియజేసినట్లు కూడా మంత్రి ప్రకటించారు.

ఈ పరిస్థితికి కారకులైన వారిపై దాష్టీకపు చెడు ప్రశ్నను కూడా ప్రభుత్వం పరిశీలించగలదని డాక్టర్ సింగ్ తెలియజేశారు.

పాత వేతనాలు ఒప్పందానికి గడువు తీరిన తరువాత అఖిల భారత వైమానిక ఇంజనీర్ల సంఘం కొత్తగా కోర్కెల చిట్టాను దాఖలుచేశారని తొలుత డాక్టర్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దురదృష్టవశాన మనిర్ష్టమైన సంప్రతింపులు జరిగినాకూడా ఒప్పందం కుదరలేదని ఆయన విశదం చేశారు.

కోర్కెలను పాటించుకొనడానికి ఇంజనీర్లు మేనేజిమెంటుపై వత్తిడికి ప్రయత్నిస్తున్నారని. ప్రభుత్వం జోక్యం చేసుకొనక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

సంప్రతింపుల అనంతరం మేనేజిమెంట్ చేసిన ప్రతిపాదన న్యాయవంతంగా వున్నదని, ఉదార పైఖరితో కూడినదని కూడా శ్రీ కరణ్‌సింగ్ సంతృప్తిని వ్యక్తంచేశారు.

పడవ తలక్రిందులై 30 మంది గల్లంతు

కేరళలో దుర్ఘటన

తిరువనంతపురం, ఏప్రిల్ 17— ఇక్కడికి అరు కిలోమీటర్ల దూరంలో చెరియ మజ్జోం, తిరువళ్ళం మధ్య ప్రయాణం చేస్తున్న ఒక పడవ నేటి ఉదయం తలక్రిందులు కావడంతో 30 మంది వ్యక్తులు గల్లంతు అయినట్లు ఇక్కడికి అందిన వార్త లనుబట్టి తెలుస్తున్నది.

మొత్తం ప్రయాణీకులు 46 మందిలో 16 మంది ఈదుకొని ఒడ్డుకు చేరడంతోని, రక్షించడంతోని జరిగింది.

వాటిని అమలుపర్చడం జరిగిందని గ్రామీణ నీటి సరఫరా పథకం అమలుకు 21 లక్షల 70వేల రూపాయల మొత్తాన్ని వెచ్చించడం జరిగిందని, 1971_72 లో 426 బావుల త్రవ్వకం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ శ్రీ ఓబయ్య పేర్కొన్నారు.

నల్లగొండలోని రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రాఘవన్ సమావేశంలో మాట్లాడుతూ అయిదు లక్షల 29 వేల రూపాయలఖర్చుతో భవననిర్మాణాలను పంచించిన 7పథకాలను ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ పథకంక్రింద నల్లగొండ జిల్లాలో వంద పడకలగల ఆసుపత్రిభవనం రామన్నపేటలో 30 పడకలగల ఆసుపత్రి భవనాలనిర్మాణం ఘనపురంలో పీడీ మిక్సింగ్ ప్లాంట్‌ను నిర్మాణం చేయడం వాటర్ క్వార్టర్స్ నిర్మాణం మొదలైనవి జరుగుతాయని ఆయన చెప్పారు. ప్లాంట్లో చేర్చిన పథకాలు కార్యక్రమాల క్రింద 1971_72 లో 7 లక్షల 25 వేల రూపాయల ఖర్చుతో 5 రోడ్ల పథకాలు కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు.

ఈ సందర్భంలో రు 7,41,600ల ఖర్చు మొత్తాన్ని తెలంగాణా ప్రాంతీయనిధులనుంచి తీసుకోవడం జరుగుతుందని, రు 1336000ల ఖర్చుతో దుమ రోడు పథకాల కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని నిటి ఖర్చు మొత్తంలో రు 131000 లకు బాకీ చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రాఘవన్ తెలిపారు.

సమావేశం 15 సంవత్సరాతిసమితులకు, 1971_72లో, ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి ఇరిగేషన్ స్కీమ్‌క్రింద విడుదల చేసిన గ్రాంటు నుంచి రు 1,94000 లను మంజూరు చేసింది.

షెడ్యూల్డుకులాలకు సహాయం చేయడానికి తేటాయించిన 15 శాతం నిధుల క్రింద రు. 608000 ల ఖర్చుతో రూపొందించిన వివిధ పథకాలకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా పరిషత్తు ఏకగ్రీవ సంఘం ఆమోదించింది. సమావేశం 1971_72 వ సంవత్సరపు జిల్లా పరిషత్తు ఆర్థిక పరిస్థితి గురించి చర్చించి సమితులు 1972_73 వ సంవత్సరపు అంచనా ప్రతిపాదనలను ఆమోదించింది. (నాలుగు పంచాయతీ సమితులు: ఆలేరు, కోదాడ, మోత్కూర్, నల్లొండ) సమావేశం జిల్లాపరిషత్ వార్షిక నివేదికను కూడా ఆమోదించింది.

సమావేశానికి శ్రీయుతులు మల్లారెడ్డి, శ్యామసుందరరెడ్డి, ఉప్పల రంగారెడ్డి, పోలా రయ్యాడు.

బంగ్లా దూతావాసుల మధ్య వాణిజ్య సంబంధాలు

ఉభయదేశాల మంత్రుల చర్చలు

ఢాకా, ఏప్రిల్ 17— బంగ్లాదేశ్, భారతల మధ్య వాణిజ్య సంబంధాలను అభివృద్ధి చేయడం గురించి నిన్న ఇక్కడ బంగ్లా అధిక మంత్రి తాజుద్దీన్ అహ్మద్, భూటాన్ విదేశాంగ మంత్రి లియోన్‌పో జిగ్మీ దోర్జీ మధ్య తర్చలు జరిగాయి.

బంగ్లా పునర్నిర్మాణ కార్యక్రమంలో బంగ్లా ప్రభుత్వంతో సహకరించడానికి భూటాన్ సిద్ధంగా వున్నదని సేరింగ్ అన్నాడు.

బంగ్లా ప్రజా విమోచనోద్యమం సాధించిన విజయం న్యాయం కోసం పోరాడే ప్రపంచ ప్రజలకు ప్రోత్సాహకర శక్తి అని ఆయన అన్నాడు. త్వరలో బంగ్లా ప్రపంచంలో సంపర్కంలోనికి వచ్చిన దేశాలలో ఒకటి కాగలదన్న ఆశాభావం అయన వెలిబుచ్చాడు.

ఢాకా నగరంలో బాంబు పేలుడు

నిన్న సాయంత్రం ఢాకా నగరంలో బాగా రద్దీగా వుండే వాణిజ్య ప్రాంతంలోని ఒక హోటల్‌లో బాంబు పేలింది. ఫలితంగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

హోటల్ గదికి అమర్చిన గ్యాస్ పైప్స్, ఎయిర్ కండిషనర్ దెబ్బతిన్నాయి.

గుర్రపు పందాలకు స్వస్తి

గుర్రపు పందాలు ఒక "పాండిత దుర్మార్గ"గా బంగ్లా ప్రధాని ముజిబుర్ రహమాన్ నిన్న వర్ణించాడు. ఇకపైన ఈ క్రీడ ఢాకాలో గత స్మృతిగానే వుండిపోతుందని చెప్పాడు.

రేస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు నుద్దేశించి మాట్లాడుతూ అయన వారికి మిల్లులు, ఫ్యాక్టరీలలో ఉపాధి కల్పిస్తామని అన్నాడు.

గుర్రపు పందాలవల్ల జాతి సంక్షేమానికి లాభం చేకూరింది, అందువల్ల బంగ్లాదేశ్‌లో ఇకమీదట ఈ క్రీడ కొనసాగాలదని రహమాన్ అన్నాడు.

అలాగే మద్యపానం మరొక సాంఘిక దుర్గుణ అని, దానిని కూడా నిషేధిస్తామని అన్నాడు.

'బంగ్లానుంచి ఇండియాకు శరణార్థుల వలస'

ఢిల్లీ టెలిగ్రాం మనహా తనకేమీ తెలియదని మంత్రి ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 17— ఇటీవల బంగ్లాదేశ్ నుంచి ఇండియాకు కొంతమంది శరణార్థులు తరలివెళ్ళినట్లు భారత ప్రభుత్వం నుంచి వచ్చిన ఒక టెలిగ్రాం మినహా తనకేమీ సమాచారం తెలియదని బంగ్లాదేశ్ శరణార్థుల సహాయ పునరావాస శాఖ మంత్రి శ్రీ కమరుజ్జమాన్ నిన్న ఇక్కడ చెప్పాడు.

శ్రీ కమరుజ్జమాన్ ఢాకానుంచి ఢిల్లీ వెడుతూ ఇక్కడ ఆగినప్పుడు ఈ విషయం చెప్పాడు.

ఒకవేళ అటి వలస ఎదైనావుంటే, ఆర్థిక కారణాల రీత్యా వలసవెళ్ళి వుండవచ్చునని అయన అన్నాడు.

"మాకువున్న సమాచారమైన వనరులద్వారా" అనేవారి మంది శరణార్థులను పునరావాసం కల్పించడం క్యూహత్ కష్టమని శ్రీ కమరుజ్జమాన్ అన్నాడు.

శరణార్థుల సమస్య పరిష్కారానికి సహాయపడిన ఇండియాకు తాము కృతజ్ఞులమని, ఇతర దేశాల తోడ్పాటుకూడా వుంటే, స్వల్పకాలంలో వే సమస్యను పరిష్కరించగలమని అయన అన్నాడు.

శ్రీ కర్పూరీ ఠాకూర్‌కు సోషలిస్టుపార్టీ కమిటీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— పార్టీ అధ్యక్షుడుగా వార్యతలు స్వీకరించవలసిందని సోషలిస్టుపార్టీ జాతీయ అడహాక్ కమిటీ శ్రీ కర్పూరీ ఠాకూర్‌కు ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసింది.

శ్రీ ఠాకూర్ రాజీనామాను నిన్న రాత్రి విశదంగా పరిశీలించిన కమిటీ నేడు రాజీనామాను తిరస్కరిస్తూ నిర్ణయం గైకొన్నది.

జనవాక్యం

మెట్రిక్యులేషన్ లెక్కల ప్రశ్నాపత్రంలో లోపాలు

1972 మార్చి_ఏప్రిల్ నెలలలో జరిగిన మెట్రిక్యులేషన్ పరీక్షలో ఇచ్చిన జనరల్ మాథమెటిక్స్ (కొత్త రెగ్యులేషన్లు) ప్రశ్నాపత్రం బాగా అవకతవకలతో కూడి వున్నది.

ప్రశ్నాపత్రంలో ఎన్ని తదరపు గజాలు ఎకరమో తెలియనిదే చేయడానికి వీలుకాని ఏడు మార్కుల లెక్క ఒకటి వున్నది. అది రెండవ లెక్కలో 7 ఏ 'విభాగం'. బాలకాలం క్రిందటనే స్కూళ్ళలో "మెట్రిక్ సిస్టమ్" చేర్చవలెనని "బ్రిటిష్ సిస్టమ్" వద్దని ప్రభుత్వంవారు నిశ్చయించారు. ఏ స్కూలులోనూ బ్రిటిష్ మానం చెప్పలేదు. అంతేకాదు, కొత్త రెగ్యులేషనుల ప్రకారం ఆంధ్ర యూనివర్సిటీవారు ప్రవరించిన సిలబస్‌లో కూడా "మెట్రిక్ సిస్టమ్" అని వున్నదికాని "బ్రిటిష్ సిస్టమ్" అని లేదు. అందుచేత ఈ లెక్క సిలబస్‌కు మరివున్నది.

ఈ ప్రశ్నపత్రం చాలచోట్ల అంగుళాలు, మైళ్ళు అని వాడారు. ఇది నేటి మన విద్యావిధానమేనా?

మూడవ లెక్క "బి" విభాగంలో ఇంగ్లీషులో ఉన్న లెక్క తప్పు. దానికి తెలుగున తమా అని చెప్పిన లెక్క తప్పు. ఈ రెండింటిలో సమన్వయపరచలేకే ఇంకా తప్పవుతుంది. ఈ లెక్కలకు ఏదు మార్కులు.

తొమ్మిదవ లెక్క ఇంగ్లీషులో "సీబొరావు" అని దానికి "క్రిసాబావు" అని ఇచ్చి విద్యార్థులను కలవరపరచారు. ఈ లెక్కకు 14 మార్కులు.

ఇవన్నీ ప్రశ్నాపత్రాన్ని ఇచ్చినవారి తప్పులు.

ఇకపోతే యూనివర్సిటీవారు చేసిన మరొక పెద్దతప్పు వున్నది. కొందరు విద్యార్థులు సెంటిమీటర్ గ్రాఫు కాగితాలను, మరి కొందరికి అంగుళాల గ్రాఫు కాగితాలను ఇచ్చారు.

అంగుళాల గ్రాఫు అవసరం లేనందున, ఇచ్చినలెక్కలు అవసరమే లేనందున అంగుళాల గ్రాఫు కాగితాలను తీసుకొన్న దురదృష్టవంతులు ఈ లెక్కలకుగా 14 మార్కులను కోల్పోయారు.

విద్యాధికారులు దీనిని గుర్తించవలెనని కోరుతున్నాను.

టి. రంగనాథం,
శివాలయం వీధి, గవర్నరుపేట, విజయవాడ_2

రైల్వేల సప్తాహం సందర్భంలో మొన్న విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఉత్సవంలో ప్రతిభావంతమైన సేవ చేసినందుకు 1971_72 వ సంవత్సరానికి కమర్షియల్ బ్రాంచి చీఫ్ క్లర్కు శ్రీ అదారి సత్యనారాయణకు దక్షిణ మధ్యరైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ అవార్డును బహూకరించినప్పటి చిత్రం

నిరుటి ధరలకే ఈ ఏడు గోధుమ ప్రొక్యూర్‌మెంటు

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— గత సంవత్సరం గోధుమ ధర ఎంతవుందో (క్వింటాల్ రు. 76) ఈ ఏడాది రాబీ సీజన్‌లో కూడా గోధుమ ప్రొక్యూర్‌మెంటు ధరను అదే స్థాయిలో వుండాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నేడు మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘం సమస్యను చర్చించి. ఇటీవల సమావేశంలో ముఖ్యమంత్రుల కోరికల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నదని తెలుస్తున్నది.

గోధుమ ప్రొక్యూర్‌మెంటు ధరను తగ్గించాలని వ్యవసాయ సరకుల ధరల నిర్ణయ సంఘం చేసిన సూచనను ముఖ్యమంత్రులు గాక, వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు కూడా వ్యతిరేకించారు.

కలకత్తా, ఏప్రిల్ 17— కలకత్తా దక్షిణ శివారులోని జాదవ్‌పూర్‌లో బాంబు దేవాలయం పూజారిని ఎవరో కొట్టి తంపినట్లు నేటి పోలీసులు చెప్పారు.

హరిజనుల గృహ వసతికి 200 ఎకరాల సేకరణ

నల్లగొండ పరిషత్తు సమావేశంలో వెల్లడి

నల్లగొండ, ఏప్రిల్ 17—

నల్లగొండ జిల్లాలోని 2766 హరిజన కుటుంబాలకు గృహవసతి కల్పించడానికి రు. 2,69,000 లు ఖరీదుచేసే 200 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని 1371 హరిజన కుటుంబాలకు ఇళ్ళు నిర్మించుకోడానికి రు 37,000 ల మొత్తాన్ని ఆర్థిక సహాయం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య ఈ నెల 12న ఇక్కడ తెలిపారు.

ఈ నెల 12 న ఇక్కడజరిగిననల్లగొండ జిల్లాపరిషత్తు నార్గొండ బదర సాయానంమాల సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య అధ్యక్షతవహిస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు.

అదే సంవత్సరంలో గిరిజన సంక్షేమం శాఖ డైరెక్టర్, భూముల సేకరణ గృహనిర్మాణాలకు నిర్దేశించిన పద్దుక్రింద కేటాయించిన రు. 88 200 ల మొత్తంతో 81,024 రూపాయల మొత్తాన్ని స్థలం సేకరణకోసం వెచ్చించడం జరిగిందని ఆయన చెప్పారు.

37 ఎకరాలభూమిని 496 మందిగల్గిన ఇళ్ళ గిరిజన కుటుంబాలకు ఇళ్ళ స్థలాలుగా ఇవ్వడం జరిగింది వారిలో 221 కుటుంబాల వారికి తమకు లభించిన ఇళ్ళ స్థలాలలో ఇళ్ళు నిర్మించుకోడానికి (ఆర్థిక) సహాయం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

సమావేశం, ఆర్థికంగా వెనకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థుల దోస్తులకు బోర్డింగ్ గ్రాంటు క్రింద 71 వేల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

భూమి సేకరణకు సంబంధించిన కేసులు త్వరలో పూర్తిచేయవలసిన అవసరాన్ని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి, పరిషత్తు సభ్యుడు శ్రీ ఎస్. వెంకయ్య వివరించారు.

కొయిత జిలా పరిషత్తు నార్గొండ స్థాయీ సంఘం సమావేశం మహిళా సంక్షేమం శాఖ ద్వారా జరిగిన కృషిని సమీక్షించింది. నల్లగొండ జిల్లాలో 26 బాల్వాడీలు ప్రారంభించడానికి నిర్దేశించిన ప్రతిపాదనలను ప్రభుత్వ పరిశీలనకు పంపినట్లు కలెక్టర్ శ్రీ ఓబయ్య సమావేశంలో తెలిపారు. ఈ 26 బాల్వాడీలలో 9 బాల్వాడీలను ఇవి వరకే ప్రారంభించి నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

అధికారులు, కార్యకర్తలే విడివిడిగా పెట్టబడిన శ్రీనిధి కోసం ఒక సహకార సంస్థను ఏర్పాటు చేసి దానిని క్రిందనే పేరిట రిజిస్టరు చేయించినట్లు నల్లగొండ కలెక్టర్ శ్రీ ఓబయ్య తెలిపారు.

సమావేశానికి హాజరైనవారిలో శ్రీమతి తరోజమ్మ, శ్రీమతి ఎం. పద్మశ్రీ కృష్ణారావు, శ్రీమతి ఎం. గౌరమ్మ, శ్రీమతి వి. జయప్రదాదేవి, శ్రీమతి స్వరాజ్యమ్మ కలరు.

అభివృద్ధి కార్యక్రమాలు

1971_72 లో జిల్లా పరిషత్తు రోడ్ల నిర్వహణకోసం బడుజెట్‌లో 45 వేల రూపాయల మొత్తాన్ని వెచ్చించినట్లు నల్లగొండ కలెక్టరు శ్రీ ఓబయ్య ఈనెల 13 న జరిగిన పరిషత్తు ఆరవ, ఎనిమిదవ స్థాయీ సంఘాల సమావేశంలో తెలియచేశారు.

రిగల కార్యక్రమం క్రింద 407 గొట్టపు బావులను త్రవ్వడం జరిగిందని వాటిలో 362 బావులకు పంపుసెట్లను అమర్చారని ఆయన చెప్పారు.

మైనర్ ఇరిగేషన్ వర్కర్ ఫోర్ క్రింద సుమారు 14 లక్షల 46 వేల రూపాయల ఖర్చుతో 28 వర్క్సు కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. వాటిలో 16 వర్క్సు కార్యక్రమాలను 10 లక్షల 05 వేల రూపాయల ఖర్చుతో పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సమావేశంలో తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి స్కీమ్ క్రింద 1971_72 లో 55 లక్షల ఖర్చుతో 35 స్పిల్ ఓవర్ పథకాలను ప్రారంభించడం జరిగింది వాటిలో 17 వర్క్సు కార్యక్రమాలను 9 లక్షల ఖర్చుతో పూర్తిచేయడం జరిగిందని ఆయన చెప్పారు.

విడుదు ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి వర్క్సు కార్యక్రమాలకోసం ప్రభుత్వం 30 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది దీనిని మైనర్ ఇరిగేషన్ పద్దుక్రింద చేర్చి వెచ్చించడం జరిగిందని ఆయన తెలిపారు

1971_72 వ సంవత్సరంలో తెలంగాణా ప్రాంతీయసంఘం నుంచి రు. 27, 56,000 రూపాయల అంచనా ఖర్చుతో 34 రోడ్ల వర్క్సు కార్యక్రమాలను రూపొందించ

భూసంస్కరణ చట్టంలో మినహాయింపుల పరిమితి

రాష్ట్రాలు అంగీకరించినట్టు లోకసభలో మంత్రి ఫక్రుద్దీన్ ఆలీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— కడచిన వారంలో ఇక్కడ జరిగిన సమావేశంలో ముఖ్య మంత్రులు ఆమోదించిన వివిధ రకాల భూములమీదకు ప్రస్తుతం వున్న భూ చట్టాల క్రింద మినహాయింపులు పరిమితంచేయాలని రాష్ట్రాలు అంగీకరించాయి.

ఈ విషయం నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ లోకసభలో చెప్పారు.

శ్రీ అహ్మద్ ముఖ్యమంత్రుల సమావేశానికి అధ్యక్షత వహించి వున్నారు.

భూ కమతాల పరిమితి చట్టాలను ఒకే వ్యక్తిలో రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని తాను ఇటీవల మరొకవారి ముఖ్యమంత్రులకు వ్రాశానని శ్రీ అహ్మద్ చెప్పారు.

చట్టాల మధ్య సమన్వయం కేంద్ర భూ సంస్కరణల సంఘం సిఫారసులకు అనుగుణంగా వుండాలని ఆయన అన్నారు

తదుపరి చర్యలు ప్రస్తుత లెజిస్లేటర్ల సమావేశంలో నే తీసుకోవాలని ఆయన సూచించారు

అరు గాలము నీటి పదుపాయా న్ను భూములైతే అయిదుగురు పద్నుడుగల కుటుంబానికి 10-18 ఎకరాల గరిష్ఠ పరిమితి వుండాలని, కేంద్ర సంఘం సూచించింది, ఇతర భూములైతే వాటి రకాన్నిబట్టి పరిమితి నిర్ణయించాలని. అయితే, సీలింగ్ మైన భూములకు వయసు అయిదుగురు సభ్యులకల కుటుంబానికి 24 ఎకరాలకు మించరాదని సూచించింది

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గ్రామాల్లో పొందిన భూములను సీలింగ్ నుంచి మినహాయిస్తారట మంత్రి చెప్పారు.

పంచదేశాలకు సంబంధించినంతవరకు, ఒక వ్యక్తికి ఇతరత్రా భూమి వున్న లేక పోయినా అతనికింద పండ్లతో ఉత్పత్తిని పుండే భూమి గరిష్ఠ పరిమితిని రెండు హెక్టారుకు పెంచవచ్చునని స్థూలంగా అంగీకరించడం జరిగినదని మంత్రి శ్రీ అహ్మద్ చెప్పారు.

మెట భూముల విషయంలో మాదిరిగా పండ్ల తోటల క్రింద వున్న భూమిని మొత్తం పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఎక్కువ వెసులుబాటుకు అవకాశం వుండగలదని కొందరు ముఖ్యమంత్రులు అభిప్రాయ పడ్డారు.

కోల్డ్ స్టోరేజి కూలిపోగా దంపతులమృతి

బర్ద్వాన్ జిల్లాలో

కలకత్తా, ఏప్రిల్ 16— బర్ద్వాన్ జిల్లాలో ని రసులీపూర్ గ్రామంలో పెద్ద శీతల కేంద్రం భవనం నేటి ఉదయం కూలిపోవడంవల్ల ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి సౌభాగ్యవతి అనే శ్రీ సత్యప్రకాష్ పాండ్యగారితో సహా 14మంది ఆ భవన శిథిలాల క్రింద చిక్కుకొని పోయినట్లు ఇక్కడకు అందిన తొలి అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆ శీతల కేంద్రం శ్రీ సత్యప్రకాష్‌దనీ, నేటి తెల్లవారుఝామున పాలుగు గంటలకు గ్రాస్ సైడ్ ప్రేలిపోవడంవల్ల ఆ భవనం కూలిపోయిందని ఆ వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

బర్ద్వాన్, హుగ్లీ, హౌరా పట్టణాలనుంచి వెళ్ళిన అగ్నిమాపక దళాలు అనేక గంటల పాటు కృషి చేసి ఒక మృత దేహాన్ని 12 మంది శిథిలాలనుంచి బైటకు తీసినట్లు రాత్రి 10 గంటలకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. తప్పిపోయిన వ్యక్తి మేనేజర్ అసిరెడర్ అని గుర్తించారు

గాయపడిన 12 మందికి అస్పత్రిలో చేర్చారు. అందులో ఇంకా స్పృహ లేదు మిగిలిన వారి పరిస్థితి కూడా ప్రమాదకరంగా ఉంది

సాయుధ దళాల సంఖ్య పూర్తి సమైక్యత

వైమానిక దళాధిపతి మార్షల్ పి. సి. లాల్ వివరణ

లూడియానా, ఏప్రిల్ 16— పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన యుద్ధంలో త్రివిధ సాయుధ దళాల మధ్య ప్రజల సమైక్యత ఒక లక్ష్యసాధన కానవచ్చి దళ సమాకరణం ప్రదర్శించారని వైమానిక దళాధిపతి పి. సి. లాల్ చెప్పారు

జాలియర్ దాబర్ వద్ద సమావేశంలో ప్రసంగిస్తూ సముద్రమట్టానికి 5400 మీటర్ల ఎత్తున కార్గిల్ రంగంలో పోరాడిన సైదాత్ దళాలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు

శ్రీ కరుణానిధి వివరణ

మదురై, ఏప్రిల్ 16— కేంద్రం మాదిరిగానే రాష్ట్రాలకు సైతం అధికారాలను దఖలుపరచడం వల్ల దాని శక్తి సడలిపోవడం జరుగదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ అన్నారు.

అంతేగాక, రాష్ట్ర ప్రతిపత్తి వల్ల కేంద్రం, రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సంబంధాలు ఎంతమాత్రం దెబ్బతినవలసిన అవకాశం లేదు అయన అన్నారు.

భూమి తన చుట్టూతాను తిరుగుతూ సూర్యుడిచుట్టూ తిరుగుతుందని, అది దాని నుంచి నేడు పడిపోయాందని శ్రీ కరుణానిధి ఉదాహరించారు.

శ్రీ కరుణానిధి ఇక్కడకు 60 కిలోమీటర్ల దూరంలో దిండిగుల్‌లో పత్రికా విలేకరులతో ప్రసంగించారు.

రెవిన్యూ రికార్డుల దగ్ధం

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 16— రాజధానిలోని కేంద్ర రెవిన్యూ కార్యాలయ భవనంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో అధికార రికార్డులు తగలడానికి వచ్చిన దాన్లందు రెవిన్యూ మంత్రి శ్రీ కె ఆర్ గణేష్ మీన్న అంతిండారు

శ్రీ కె కె షా ఏప్రిల్ 8 న మంత్రి సమాధానం చెబుతూ ఆ అగ్ని ప్రమాదంలో తగలడిన పనుపుల వెల 24 వేల వరకు వుండగలదని తెలియజేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలను గురించి దర్యాప్తు జరుగుతున్నదని అయన చెప్పారు.

బందిపోటులపై పోలీసు చర్యల నిషేధం

మిగిలినవారి లొంగుబాటుకు మధ్యప్రదేశ్ ప్రకటన

ఇండోర్, ఏప్రిల్ 17— మధ్యప్రదేశ్ చంబల్ పర్వత ప్రాంతాలలో ఇక మిగిలిన సుమారు 40-50 మంది బందిపోటు దొంగలు స్వచ్ఛందంగా లొంగిపోవడానికి అవకాశ మిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేదివరకు దొంగలపై పోలీసు చర్యలను నిషేధించింది

ఈ విధాన్ని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ ఇక్కడ ప్రకటించారు.

పర్యోదయ యోజనకు శ్రీ జయప్రకాష్ నారాయణ్ శాంతిపాదన ఉద్యమంలో భాగంగా పాటించిన విధానం దృష్ట్యా మధ్యప్రదేశ్ ప్రభుత్వం అలా నిర్ణయం గైకొన్నది.

విజయ భాస్కరరెడ్డి ఆరోపణలు

(1 వ పేజీ తరువాయి)

త్తుచిత్తి అయ్యారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

శ్రీ ఇస్మాయిల్‌కు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేయడంలో పెద్ద పాత్ర వహించిన శ్రీ నరసింహారావు, రాష్ట్ర కాంగ్రెస్‌ను కూడా అభివృద్ధి నిరోధకులకు ఉపయోగపడేటట్టు శ్రీ ఇస్మాయిల్‌కు అవకాశం కల్పించారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

జనరల్ ఎన్నికల నుంచి రాజ్యసభ ఎన్నికల వరకు

అసెంబ్లీ ఎన్నికలలో ప్రారంభమైన గందరగోళం తరువాత రాజ్యసభ ఎన్నికలలో కూడా కొనసాగినదని శ్రీ రెడ్డి అన్నారు.

రాజ్యసభకు ఎన్నికైన ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులలో ఒకరిని ముఖ్యమంత్రి ఇలవరిచగా, మరొకరిని ఆయన మంత్రి మండలిలోని ఒక సభ్యుడే బలపరచారని శ్రీ రెడ్డి అన్నారు.

అభ్యర్థుల విద్యుక్తంగాని లేదా వారికి ఓట్లు కేటాయించలేదు గాని ముఖ్యమంత్రి ఎవరిని నిశ్చయించి, సంప్రతించడానికి శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఇక తనను పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్గొన్న వ్యక్తిగా ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఆరోపించడాలను శ్రీ రెడ్డి అన్నారు.

తన స్వంత జిల్లా కర్నూలునుంచి సలుగురు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారని, ఇద్దరి ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రమే ఓడిపోయారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. ఓడిన ఇద్దరు అభ్యర్థులు తన మిత్రులేనని శ్రీ రెడ్డి అన్నారు.

తన ఇద్దరి ఓటమికి బాధ్యులైన వ్యక్తులకు నేడు ఉన్నత పదవులిచ్చి సత్కరించారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

మమ్మల్ని అభివృద్ధి నిరోధకులని పిలవడానికి ప్రెసిడెంట్‌కు ముఖ్యమంత్రి అవకాశ మిచ్చారు.

హరిజనులకు, షెడ్యూల్డు తరగతులకు పంచిపెట్టిన 11 లక్షల ఎకరాలు, వనగూడిన గృహ నిర్మాణ పథకాలు ఈనాడు అభివృద్ధి నిరోధకులు"గా పేర్కొనబడుతున్నారు చేసిన పనులేనని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

అయిన రాష్ట్రంలోని దుర్బలవర్గాలకు గడ మంత్రిమండలన్న ఎక్కువ పని శ్రీ నరసింహారావు చేయుగాక అని మాత్రమే నను కోరేది" అని శ్రీ రెడ్డి అన్నారు

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి తన పాత్ర ఏమిటో తెలియజేయడం జరిగినదని శ్రీ రెడ్డి అన్నారు.

అంగారకునిలో కనుగొన్న ప్రదేశాల పేర్ల సమస్య

పసడీనా (కాలిఫోర్నియా), ఏప్రిల్ 6— అంగారక గ్రహమండలంలో కొత్తగా కనిపెట్టిన వర్షాలకు పీఠభూములకు, లోయలకు, కడివర భాగోళక నిలువరైన మానవ ప్రదేశాలకు పేర్లు పెట్టడం అమెరికన్ శాస్త్రవేత్తలకు చాల చిక్కుసమస్యగా తయారైంది.

ఇదంత క్లిష్టంగా తయారైనదంటే శాస్త్రవేత్తలు ఇప్పుడు పేర్లకోసం గ్రీకులు, రోమన్ పురాణం ఆశ్రయించవలసి వస్తున్నది.

అంగారక గ్రహానికి చెందిన రహస్యాలను ఛేదించడంలో ప్రపంచంలోని వందలాది మంది శాస్త్రవేత్తలకు పాత్రవుంది. ఈ పరిశోధనలలో అంతర్జాతీయ సహకారం, వ్యక్తిగత తగాదాలు, సంస్థాపరమైన అభిప్రాయం ఇత్యాదులు ఎన్నో వున్నాయి.

గత నెలలో "మారినర్-9" అంగారక గ్రహంచుట్టూ భ్రమికి సమీపం సంపర్కంలో ఈ సమస్య ఉత్పన్నమైంది.

ప్రస్తుతం పరిశీలనలో వున్న శాస్త్రవేత్తల పేర్లు పెట్టే సమస్యలేదని అమెరికన్ జియాలాజికల్ సర్వే ఉన్నతాధికారి డాక్టర్ హెరాల్డ్ మసూర్స్కీ చెప్పారు,

మారినర్-9 పంపిన ఫొటోలను అంగారక గ్రహానికి సంబంధించి వివరణాత్మకమైన ప్రపంచపటాలు తయారుచేయడంలో ఈయన సహాయ పడుతున్నారు.

"పరిశీలనలో వారిపేర్లు పెట్టడంవల్ల ఎంతో గౌరవించబడుతున్న వారిలో చాల మంది ఇక ప్రతకడానికి వీలులేనంత పెద్దతగాదాలు తలెత్తే ప్రమాదం వుంది"అని డాక్టర్ మసూర్స్కీ అన్నారు.

100 ప్రసిద్ధ అంగారక ప్రదేశాలకు పనిపోయిన 100 మంది ప్రసిద్ధుల పేర్లు పెట్టే విషయం పరిశీలనలో వున్నదని అయితే, ఇది కూడా వివాదాస్పదంగానే వున్నదని అయన అన్నారు.

నిలకడలేని ప్రభుత్వం పంచదార విధానం

లోకసభ అంచనాల కమిటీ తీవ్ర విమర్శ

ఎగుమతులు, దేశీయావసరాల దృష్ట్యా దీర్ఘకాలిక విధానం అవసరమని సిఫారసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— దేశంలో పంచదార ఉత్పత్తిలో ఎగుడుదిగుడులు వుంటున్నందుకు, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ప్రభుత్వం పంచదార విధానాన్ని సవరిస్తున్నందుకు లోకసభ ఎస్టిమేట్స్ కమిటి ఆంక్షేపణ వ్యక్తం చేసింది.

కమిటి నేడు నివేదిక సమర్పించింది

పంచదార దేశీయావసరాల భవిష్యత్తును ఎగుమతి ఒప్పందాలను దృష్టిలో వుంచుకొని దీర్ఘకాలిక విధానాన్ని రూపొందించడంలో ఆలస్యం కూడదని కూడా కమిటి సిఫారసు చేసింది.

పంచదార పరిశ్రమ రంగంలో సుస్థిరత ఏర్పడాలంటే రైతులు లాభసాటి ధర వుండాలని కమిటీ వక్కాణించింది.

చెరకు కొనుగోలు చేసి ఐకాయిదా చెల్లించని ఫ్యాక్టరీల యజమానులపై చర్యలు గైకొనాలనికూడా కమిటీ సిఫారసు చేసింది.

ముందు ముందు పంచదారకు మంచి గిరాకి వుండగలదన్న వాదనతో ఏకీభవిస్తూ వ్రణాళికా లక్ష్యాలు నిర్ణయించుకొనేటప్పుడు దేశీయ అవసరాలు ఎగుమతి అవసరాలను దృష్టిలో వుంచుకోవాలని సిఫారసు చేసింది

పంచదార అధికోత్పత్తి లక్ష్యంతో ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరు చేయాలని కమిటీ సూచించింది.

లైసెన్సు ప్రయోజన కరంగా వుండడానికి పంచదార ఫ్యాక్టరీ ఆర్థిక పరిణతులను నిర్ధారించాలని సిఫారసు చేసింది.

పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు మంజూరు చేయడానికి తగినట్లుగా పంచదార ఉత్పత్తి నివేదిక కమిటీకి కావలసి లేదు.

పంచదార, చెరకుంపై పన్నులు పనులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు చెరకు అభివృద్ధికి వనులుచేస్తున్న పన్నులలో కొంత కొంతైనా ఇప్పుపెట్టనందుకు విచారం వ్యక్తం చేసింది.

ప్రకాశంజిల్లా గ్రామంపై దాడి

ఒకని మరణం : 10 మందికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 16— ప్రకాశం జిల్లాలోని తురకపాలెం గ్రామస్థులపై ధర్మవారిపాలెం, రామారెడ్డి పాలెం గ్రామాలకు చెందిన సుమారు వందమంది గత శుక్రవారం నాడు దాడిచేయడంవల్ల ఒకరు చనిపోయారు మరి 10 మంది గాయపడినట్లు పోలీసుశాఖకు ఆలస్యంగా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

చనిపోయిన శ్రీ చంద్రగిరి చిన్న వెంకటరెడ్డి కమ్యూనిస్టుపార్టీ పూర్వతాతిపదుడని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. నారాయణరావు తెలియజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టు, కాంగ్రెసు కార్యకర్తల మధ్య ఏర్పడిన ఘర్షణ మూలకు పరిణతంగా ఈ కొట్లాట జరిగినట్టు అయిన చెప్పారు.

తురకపాలెం గ్రామంవద్ద రెండు రిజర్వు దళాలను అట్టిపెట్టినట్లు సేవకుల కొసం త్రివర్గాన గాలింపు జరుగుతున్నదని ప్రకాశం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తెలియజేశారు.

విద్యారంగంలో మనస్తత్వశాస్త్రం ప్రాధాన్యత

ప్రొఫెసర్ టి. కె. ఎస్. మీనన్ వివరణ

బరోడా, ఏప్రిల్ 17— రానున్న కొంతకాల సంవత్సరాలలో విద్యారంగానికి మానవశాస్త్రం విస్తరించవలసిన అధునిక మనస్తత్వశాస్త్రంలో అభ్యంతర ప్రయోగశాలగా ఎదగాలంగా ఎదిగవలసిందని ప్రొఫెసర్ టి. కె. ఎస్. మీనన్ నేడు ప్రకటించారు

అసియాలో విద్యా వ్యవహారాల సమితి సంస్థ సహకారంగా అయన మాట్లాడారు.

పరిశ్రమలు, వ్యవసాయం తదితర రంగాల విషయంలో మనస్తత్వశాస్త్రాన్ని అమలు పర్చడం, ఆయా రంగాలకు ఈ శాస్త్రాన్ని అన్వయించేయడం, అందుకు పరిశోధన, శిక్షణ కార్యక్రమాలు ముఖ్యమైనవని అయన అన్నారు.

అయితే, రానున్న రోజుల్లో కాలంలో పిలికి గల ప్రాధాన్యత తగ్గుతుందని వివరించారు.

ఇండియా అవసరాలకు కొలతి ఎకానమీ వాణిజ్య సమావేశంలో ప్రధాన అతిథిగా అయన పాల్గొంటూ ఆ మాట అన్నారు.

నేపాల్ మంత్రివర్గం పునర్నిర్మాణం

ఎనిమిది మంది తొలగింపు : కొత్తగా 13 మందికి స్థానం

కట్మండూ, ఏప్రిల్ 16— నేపాల్ మంత్రిమండలి నేడు పెద్ద ఎత్తున మార్పులు చేశారు. ఇప్పుడు వున్న మంత్రులలో ఎనిమిది మందిని తొలగించి కొత్తగా 13 మందిని నియమించారు. దీనితో మంత్రుల సంఖ్య 22 కు పెరిగింది.

మంత్రి పదవులనుంచి తొలగించబడిన వారిలో ఇద్దరు కాబినెట్ మంత్రులున్నారు

ప్రధాని కీర్తినిధి బిస్తా దాయకత్వానున్న మంత్రివర్గం పునర్నిర్మాణం జరిగినట్టు రాజధాని నేపాల్ ప్రకటనను నేపాల్ రేడియో ప్రసారం చేసింది.

మంత్రివర్గం నుంచి తొలగించబడిన ఇద్దరు సీనియర్ మంత్రులు హోం మంత్రి శ్రీ శంభు పి. డి. గ్యాలి, వాణిజ్యం, పరిశ్రమల మంత్రి శ్రీ డి. పి. లోహని ఇద్దరు స్టేట్ మంత్రులు నలుగురు అసిస్టెంట్ మంత్రులను కూడా పదవుల నుంచి తొలగించారు.

22 మంది సభ్యులగల కొత్త మంత్రి వర్గంలో ఎనిమిది మంది కాబినెట్ మంత్రులు. తొమ్మిదిమంది స్టేట్ మంత్రులు కాగా అయిదుగురు అసిస్టెంట్ మంత్రులు ఈ మంత్రి వర్గంలో ఒక మహిళకూడా వున్నారు.

అమెరికా దాడులకు మాస్కో నిరసన

(1 వ పేజి తరువాయి)

వేట సమావేశాలకు ప్రాతిపదిక లేదని కూడా తీయూ వ్యక్తంచేశారు.

"అమెరికా విమానదాడి విలిపి పారిస్ శాంతి చర్చలకు హానికరమైతే, అది రహస్యం లేక ప్రయివేటు చర్చల ప్రారంభానికి దారితీయగలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా "పరిగా అదే చేస్తు చేయుతున్నది" అని అయన బదులు చెప్పారు

పారిస్ శాంతి చర్చలు 27 వ తేదీన ప్రారంభంకావాలి తాను కొడుతున్నవి, అయితే ఉత్తర వియత్నాంపై విమానదాడులను విలిపివేయడం అవసరమని తీయూ చెప్పారు.

రష్యన్ నావికులకు గాయాలు

హైఫాంగ్ రేవులోవున్న రష్యన్ నౌకపై అమెరికా విమానాలు దాడి జరిపినప్పుడు ఎక్కువమంది రష్యన్ నావికులు గాయపడ్డారని హానోయ్ రేడియో ప్రకటించింది

వేలాది పౌరుల మృతి

విన్న అంతటాలుగా హైఫాంగ్ రేవు పట్టణంపై అమెరికా విమానాలు దాడులలో "వందలాది పౌరులు" మరణించారని కొన్ని వర్తమానాలు గాయపడ్డారని హానోయ్ రేడియో ప్రకటించింది.

నష్టాల వివరాలను ఆ రేడియో వెల్లడించలేదు

అమెరికాకు చైనా ప్రధాని చౌ ఎన్-లై విజ్ఞప్తి

ఉత్తర వియత్నాం, హనాయి విమోచన పంపుకున ప్రతిపాదనలో "పారిస్‌లో శాంతి సంప్రతింపుల తరిగి కొనసాగించాలని" చైనా ప్రధాని చౌ ఎన్-లై విన్న అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

హానోయ్, హైఫాంగ్‌లపై అమెరికా విమానదాడుల తరువాత చైనా ప్రధాని వ్యాఖ్యానిస్తూ, వియత్నాం యుద్ధం పరిష్కారానికి కమ్యూనిస్టుల ప్రతిపాదించిన ఏడు అంశాల ఎత్తుకాన్ని అమెరికా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

దక్షిణ వియత్నాం జాతీయ విప్లవ ప్రభుత్వం దౌత్య ప్రతినిధి ప్రధాని చౌ ఎన్-లై విన్న కలుసుకొని ఈ వ్యాఖ్య చేశారు.

11 అమెరికన్ విమానాల కూల్చివేత

హానోయ్ ఏప్రిల్ 16—

హానోయ్ హైఫాంగ్ విమానదాడుల సందర్భంలో ఒక బి-52 బాంబర్‌తో సహా 11 అమెరికన్ విమానాలను తమ కత్రిమ్ము దాడి కూల్చివేసినట్టు ఉత్తర వియత్నాం ప్రకటించింది.

హానోయ్ ప్రాంతంలో అయిదింటిని, హైఫాంగ్ మిగిలిన వాటిని కూల్చివేసినట్టు వెల్లడించారు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెలియజేసింది.

అయితే అమెరికన్ సైనిక ప్రతినిధి మాత్రం అన్ని విమానాలు సురక్షితంగా తిరిగి వచ్చినట్టు చెప్పారు.

తమ విమానాలు సాధారణంగా ఇంధనం నిండుగలదు. ట్రక్కు కేంద్రాలపై దాడి జరిపినట్టు అయిన పేర్కొన్నారు.

అయిదు పక్షాల జపాన్‌గల ఎటువంటి దాడులు చేయలేదు కేవలం రేవుపై దాడి చేయాలని ఆదేశాలు జారీచేశారు.

ఉత్తర వియత్నాంలో తమ విమానాలు దాడాయి నూడు మిస్సైల్స్‌ను ప్రేల్చినట్టు అమెరికన్లు చెప్పారు.

హానోయ్ రేడియో ప్రకటన

ఇదివరకు అమెరికన్ విమానాలకు కలుగజేసిన నష్టం ఉత్తర వియత్నాం పాల్గొనిన మరు వికయాలలో ఒకటని పేర్కొంటూ హైఫాంగ్ రేవును కాపాడుతున్న వాయుదళాలను ప్రశంసించింది.

దక్షిణ వియత్నాంలో 438 విమానదాడులు

ఇదివరకు ఉపయం 6 గంటలతో ముగిసిన 24 గంటల కాలంలోను దక్షిణ వియత్నాంపై అమెరికన్ దక్షిణ వియత్నాం ప్రభుత్వ విమానాలు 438 విమానదాడులు జరిపినట్టు, ఇది ఇండోచైనా యుద్ధంలో పరి కొత్త రికార్డు అని అధికార వర్గాలు దాడు చెప్పాయి

నామ్‌ఫెన్ విమానాశ్రయంపై దాడి

నామ్‌ఫెన్ విమానాశ్రయం పైన, దాని ఎయిరంలోని ఒక దక్షిణ వియత్నాం సేనా మోర్టార్లతో, షా రేంజి రాకెట్లతో కమ్యూనిస్టులు దాడి జరిపినట్లు ఇటలీ రాజధానినుంచి వార్తలు చేరాయి.

విమానాశ్రయంవద్ద ఒక పైలెటు మరణించాడని, మరి అయిదుగురు గాయపడ్డారని తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు సి. 40 రాకెట్లను ఉపయోగించారు, అంటే అప్రాంతంలోకి మూడు కిలోమీటర్ల దూరంలో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని వుండవచ్చునని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

"తీవ్రఉద్రిక్త పరిస్థితి"

హానోయ్ రేడియో వ్యాఖ్య

టోక్యో, ఏప్రిల్ 16 — హానోయ్ హైఫాంగ్‌లపై అమెరికా విమాన దాడులు జేసిన నష్టం ఉత్తర వియత్నాం పాల్గొనిన మరు వికయాలలో ఒకటని పేర్కొంటూ హైఫాంగ్ రేవును కాపాడుతున్న వాయుదళాలను ప్రశంసించింది.

అమెరికా విమానదాడులు ప్రపంచ ప్రజల అభిప్రాయానికి ఒక సవాలువంటిదని జాతీయ భాషా ప్రసారంలో హానోయ్ రేడియో పేర్కొన్నది.

విమానదాడులు 'వియత్నాంలో యుద్ధ విస్తరణకు ఉద్దేశించిన మరొక దుర్యోగా' హానోయ్ రేడియో వర్ణించింది

కంబోడియాలో పోరాటం

నాంఫెన్ దక్షిణంగాను తూర్పు కంబోడియా ప్రదేశాలకు కమ్యూనిస్టు దళాలకు మధ్య జరుగుతున్న పోరాటం కొనసాగింది రాజధాని నగరాన్ని సంవత్సరాన ఒక కిలోతో కలిపిన రహదారిపై పోరాటం జరిగింది

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఆహార వాణిజ్య సంస్థ విక్రయ కేంద్రం ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 17— ముఖ్యమైన 28 నగరాలలో త్వరలో ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్యసంస్థ విక్రయశాలలను ప్రారంభిస్తుందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో తెలిపారు.

కొంటాయి. ఇట్టి విక్రయశాల పని జరుగుతున్నదని మంత్రి శ్రీ ఎ. పి. షిండే శ్రీ అద్దుల పేరి అడిగిన ప్రశ్నకు వ్రాత పూర్వకంగా యిచ్చిన జవాబులో తెలిపారు

ముందాను. హైదరాబాద్‌లో త్వరలో ఇటి కేంద్రాలు ప్రారంభించబడుతుందని కూడా అయన తెలిపారు.

హిందీలో శాస్త్రీయ పదాలు

ఇంగ్లీషు పి శాస్త్రీయ, సాంకేతిక పదాలలో మూడువేలకు లక్షం పదాలను హిందీలో అనువాదం చేయడానికి కడచిన పది సంవత్సరాలలో రూపొందించారు.

ఈ విషయం కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు లోకసభకు తెలిపారు.

రాజస్థాన్ దుర్భిక్ష ప్రాంతంలో బావుల త్రవ్వకం

రాజస్థాన్‌లోని దుర్భిక్ష ప్రాంతంలో 420 గొట్టపుబావులను త్రవ్వారు. నిర్మించినట్లు నేడు లోకసభలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ షేరీసింగ్ తెలిపారు ఇందుకు 212.98 లక్షల వ్యయం కాగలదు

తియ్యని నీళ్ళున్నంచి బెలం తయారీ ప్రయోగం లక్నోలోని చెరకు పరిశోధన కేంద్రం జరిపేటట్టు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో తెలిపారు

ఈ బెలం గుణగణాలను గురించి ప్రస్తుతం పరీక్షలు జరుపుతున్నారు

విమాన సర్వీసులలో జాప్యం

విమాన సర్వీసులలో జాప్యానికి కారణాలలో రాండుడు కూడా ఒకటని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్ నేడు లోకసభలో తెలిపారు

ఇటీవల అయిదు ఎయ్యాయాలు రాబందులు విమానాలను ఢీకొన్నాయి. విమాన సర్వీసులలో జాప్యానికి ఇంజన్లే అందోళన కూడా కారణమని అన్నారు

1971-72 లో గ్రామీణ ఉపాధికల్పన లక్ష్యం

పూర్తిగా సిద్ధించలేదని కేంద్రం నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 17— గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన పథకం కింద 1971-72 సంవత్సరంలో మూడు కోట్ల 61 లక్షల పని గంటలమేరకు ఉపాధులు కల్పించడం జరిగింది. అయితే 1971-72 మార్చి ఆఖరువరకు అయిదు కోట్ల 26 లక్షల గంటలకు పనులు కల్పించాల్సివుంది లక్ష్యం

పనులు ఎక్కడ కి మొదటగల కాలాన్ని బాలా కొలవి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మాత్రమే సద్వినియోగం చేసుకొనడంవల్ల లక్ష్యం సిద్ధించలేదని వ్యవసాయ శాఖ స్టాండింగ్ కమిటీకి వెల్లడైంది.

చేసిన పరిశీలనలో వియత్నాంలో "తీవ్ర ఉద్రిక్త పరిస్థితి" నెలకొనడం హానోయ్ రేడియో వ్యాఖ్యానించింది

అమెరికా విమానదాడులు ప్రపంచ ప్రజల అభిప్రాయానికి ఒక సవాలువంటిదని జాతీయ భాషా ప్రసారంలో హానోయ్ రేడియో పేర్కొన్నది.

విమానదాడులు 'వియత్నాంలో యుద్ధ విస్తరణకు ఉద్దేశించిన మరొక దుర్యోగా' హానోయ్ రేడియో వర్ణించింది

కంబోడియాలో పోరాటం

నాంఫెన్ దక్షిణంగాను తూర్పు కంబోడియా ప్రదేశాలకు కమ్యూనిస్టు దళాలకు మధ్య జరుగుతున్న పోరాటం కొనసాగింది రాజధాని నగరాన్ని సంవత్సరాన ఒక కిలోతో కలిపిన రహదారిపై పోరాటం జరిగింది

అనిలాక్‌వద్ద 5 వేలమంది మృతి

సైగాన్, ఏప్రిల్ 16— అనిలాక్ విమోచన జరిగినట్టు వియత్నాంగ్ దళాలు విన్న ప్రకటించగా అక్కడి ఇప్పటికీ దక్షిణ సమరం జరుగుతున్నట్టు దక్షిణ వియత్నాం ప్రకటించారు. అనిలాక్ మట్టడి సందర్భంలో ఇరువైపు నిజానికి చెందిన సైనికులు సమీపం అయిదువేలమంది మరణించినట్టు తెలుస్తున్నది.

ఢాకాలో ప్రదర్శన

ఢాకా, ఏప్రిల్ 16— ఉత్తర వియత్నాంపై విమానదాడులు అపు వెంటనే వెంటనే వీధులలో అమెరికా దేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ జరిపిన ప్రదర్శనలు ఢాకా వీధులలో జరిగాయి.

విద్యార్థి నాయకుని హత్య కేసు

(1వ పేజీ తరువాయి)

ఉన్నాడు. గట్టు బందోబస్తు ఏర్పాటు ఉన్నాయి. ఒకవేళ ఘర్షణ జరిగినచో పోలీసులు కాల్పులు జరపడమో చెదరగొట్టడమో, స్వాధీనం చేసుకోవడమో జరుగుతుందన్న సామాన్య విషయం రోజు గ్రాడ్యుయేషన్. చదువుతున్న విద్యార్థులకు తెలియనవసరం లేదు అని అన్నారు.

మృతి చెందిన జాన్‌రెడ్డి హైదరాబాద్ పట్టణ పరిధిలోనున్న చురకత్తి, పేర్కుకు దరించేందుకు అనువుగా ఉన్న గుండెను పోలీసులు స్వాధీనం చేసుకొన్నట్టు శ్రీ శ్రీనివాసన్ తెలియజేశారు.

హత్య జరిగిన హాస్టల్ వద్ద బందోబస్తు ప్రస్తుతం ఉన్న 11 మందిని ఒక సబ్ ఇన్స్పెక్టర్, ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక నాయక్, ఎనిమిదిమంది కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు అయిన తెలియజేశారు.

నగర పోలీసు కమిషనర్ శ్రీ అబ్దుల్ సలామ్‌ఖాన్ తన నాలుగు పోలీసు దళాలతో హైదరాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి. లక్ష్మీకరరెడ్డికి దర్యాప్తులో తోడ్పడినవి

భారత, బంగ్లా సరిహద్దులో ఉగ్రవాదుల చర్యలు

అప్రమత్తతతో వుండవలసిందిగా బంగ్లాదేశ్ రైఫిల్స్‌కు ఆదేశం

ఢాకా, ఏప్రిల్ 16—

భారత దేశంలోకి ఆయుధాల అక్రమ రవాణాను నిరోధించడానికి అప్రమత్తతతో వుండవలసిందిగా సరిహద్దు పొడవునా గల బంగ్లాదేశ్ రైఫిల్స్‌ను ప్రభుత్వం హెచ్చరించింది.

ఉగ్రవాదులు, పాకిస్తాన్ సైన్యంతో లాలూచీపడి వారు సరిహద్దు అవతలివైపున గలవారితో సంబంధాలు పెట్టుకొనకుండా నిరోధించడానికి ముందు జాగ్రత్త చర్యగా ఈ హెచ్చరిక చేసినట్లు అధికార ప్రకటనలో పేర్కొన్నది.

ఇండియాతో గల 2800 కిలోమీటర్ల సరిహద్దులో 24 గంటలూ అప్రమత్తతతో వుండాలని బంగ్లాదేశ్ రైఫిల్స్‌ను హెచ్చరించారు.

ఉగ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు, ధోహా, పీరాజ్ పికదార్, అల్లాఉద్దీన్, అబుల్ హాక్‌ల అనుయాయులు ఇటీవల సరిహద్దు జిల్లాలలో కొన్ని స్థావరాలను ఏర్పాటు చేసుకొని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నట్టు వార్తలు అందాయి.

ఖుల్నా జిల్లాలోని పకీర్‌హాట్, దమూరియా ప్రాంతాలలోను, రాజషాహి జిల్లాలోని ఆక్రాయి, రాణినగర్ ప్రాంతాలలోను ఉగ్రవాదుల కార్యకలాపాలు ఇటీవల పెరిగాయి.

వారు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఇండియాకు వ్యతిరేకంగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

ఉగ్రవాదులతోపాటు పాకిస్తాన్ సైన్యంతో లాలూచీపడిన కొంతమంది అధ్యాపకులు శిక్షణమనే ముసుగుక్రింద ఈ మారిన పరిస్థితిని ఉపయోగించుకొనడానికి ప్రయత్నిస్తున్నారు.

సరిహద్దుజిల్లాలలో పాకిస్తాన్ సైన్యంతో లాలూచీపడిన దుండగులు, పాక్ సైన్యం తిరుగుబాటుకు ముందు విడిచిపెట్టిన ఆయుధాలను ప్రజలకు అందజేసి ప్రస్తుత ప్రభుత్వంపై తిరుగుబాటు జరపవలసిందిగా కోరుతున్నారు.

సరిహద్దు అవతలకు దొంగతనంగా ఆయుధాలను చేరవేసి దాగా డబ్బు సంపాదిస్తున్నట్టుకూడా వార్తలు అందాయి.

న్యూఢిల్లీలో ఆంధ్ర ముఖ్యమంత్రికి సన్మానం

14 తెలుగు సాంస్కృతిక సంస్థల చే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— రాజధానిలోని 14 తెలుగు సంస్థలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు నేడిక్కడ ఘనసన్మానం చేశాయి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ ప్రభుత్వంపై రెండు బాధ్యతలు ఉన్నాయని, సమాజంలోని బడుగు వర్గాల బాధల తొలగించడం, రాష్ట్ర సమైక్యతను పటిష్టం చేయడం అ ముఖ్యబాధ్యతలని శ్రీ రావు చెప్పారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో తెలియజేసిన విధానాలను, ప్రజలకు చేసిన వాగ్దానాలను పూర్తిగా అమలు జరపడానికి ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

ఈ సన్మానసభకు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పి. వి. దూరగాలన్నంత ప్రజాదిమహాన్ని, మద్దతును పొందిన వ్యక్తిమరి ఒకరులేరని శ్రీ దీక్షిత్ చెప్పారు. అయన అజాత శత్రువు అని ఆయన వర్ణించారు. శ్రీ రావు నాయకత్వాన తెలంగాణాయే గాక యిందా. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని తమ విశ్వాసమని శ్రీ దీక్షిత్ చెప్పారు.

రాజధానిలోని ఆంధ్రులు శ్రీ రావును పుష్పాలు వర్షంతో సత్కరించారు. రచయితగా, న్యాయవాదిగా, విద్యావేత్తగా, రాజకీయ వేత్తగా అయిన కృషిని కొనియాడారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, హిందీ సంపాదకుడు డాక్టర్ గంగా శరణ్ సిన్హా, దౌత్య ఉద్యోగి శ్రీ పి. రత్నం సభలో శ్రీ రావును ప్రశంసిస్తూ ప్రసంగించారు.

విజయవాడ వస్త్ర వర్తక సంఘం తరపున ఆదివారంనాడు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుకు సన్మానం చేసినప్పటి చిత్రం. ఫొటోలో శాసనసభ్యులు శ్రీ అసిఫ్ పాషా, శ్రీమతి సరోజినీ ఆనందబాయ్, డాక్టర్ దమ్మాలపాటి రామారావుగార్లిను చూడవచ్చు

చంద్రునిదిశగా అపోలో యాత్ర

డెస్కార్టేస్ ప్రాంతంలో పరిశోధనలకు ముగ్గురు అమెరికన్ యాత్రికుల పయనం

కేప్‌కెనెడీనుంచి శాట్రన్-5 రాకెట్ జయప్రదంగా ప్రయోగం

కేప్‌కెనెడీ, ఏప్రిల్ 16—

చంద్రమండలంలోని అతి ఉన్నత ప్రాంతంలో క్లిష్టతరమైన వైజ్ఞానిక పరిశోధనలు జరపడానికి ముగ్గురు అమెరికన్ యాత్రికులు భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 11-24 నిమిషాలకు అపోలో-16 రోదసీ నౌకలో బయలుదేరారు.

అపోలో-16 అంతరిక్ష యాత్రికులపేర్లు: థామస్ మాటింగ్లీ, జాన్ యంగ్, చార్లెస్ డ్యూక్.

ఈ చంద్రమండలం యాత్రలో మిషన్ కమాండర్ జాన్ డబ్ల్యు. యంగ్, మాతృనౌక పైలట్ థామస్ కె. మాటింగ్లి, చంద్రశకటం పైలట్ చార్లెస్ ఎం. డ్యూక్ వున్నారు.

33 అంతస్థుల పొడవుగల శాట్రన్ 5 రాకెట్‌ను కక్ష్యలో కార్యక్రమం ప్రకారం ప్రయోగించారు.

ఈ ప్రయోగం జరిపిన 12 నిమిషాల తరువాత అపోలో-16 భూకక్ష్యలో ప్రవేశించింది.

గైరోస్కోప్ కంట్రోల్ యూనిట్‌లో కొన్ని చిక్కులు తలెత్తినప్పటికీ, నిర్ణీత కాలంలో రాకెట్‌ను ప్రయోగించగలిగారు. ఈ చిక్కులు అపోలో-16 యాత్రకు అట్టి సమస్యకాబోవని ప్రయోగానికి 15 నిమిషాలు ముందుగా "నాసా" అధికారులు చెప్పియున్నారు.

కాటర్న్ రాకెట్ ప్రయోగవేదికపైనుంచి పైకివచ్చి అట్లాంటిక్ మహా సముద్రం మీదుగా చీదుడు మదుడుగా షెమాలు వున్న ఆకాశంలోకి నిర్గమించింది.

భూమిపైన కంట్రోలీ అధికారులు అన్ని యంత్రాలు సక్రమంగా పని చేస్తున్నట్టు ప్రకటించారు.

రాకెట్ ఇంజన్లనుంచి వెలువడిన భీకర ధ్వనితో భూమి భోంకరాళం మారుమ్రోగింది చెవులు చిల్లులు పడకపోయా అన్నంత శబ్దం ఉప్పతిలింది.

ఈ ప్రయోగాన్ని అమెరికా టైమ్ ప్రెసిడెంట్ నిక్సోటి ఆగ్నూ, జోర్డాన్ రాజు హుస్సేన్‌తో సహా దాదాపు అయిదు వందల మంది ప్రజలు తిలకించారు.

అపోలో-16 ను భూమిపైకి 160 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకొని వెళ్ళడానికి వీలుగా మూడు దశలలోను అనుకున్న ప్రకారం వేగాలు జరిగాయి.

మొదటి దశలో ప్రేలుడు రెండు నిమిషాల 40 సెకండ్ల తరువాత, ఆ తరువాత ఎనిమిదిన్నర నిమిషాలకు రెండవ దశలో ప్రేలుడు, ఆ తరువాత మూడు నిమిషాలకు మూడవ దశలో ప్రేలుడు సంభవించాయి. యాత్రికులతో అపోలో 16 గంటకు 17400 మైళ్ళ వేగంతో భూకక్ష్యలో ప్రవేశించింది.

శాట్రన్ రాకెట్ ప్రయోగం తరువాత యంగ్ "అంతా బాగుగా వుంది" అని క్రిందకు సందేశం పంపాడు.

"కిటికీ గుండా బయటకు చూస్తుంటే అత్యంత సుందరంగా కనబడుతున్నది. విజయం ఇది అత్యద్భుతం" అని యంగ్ చెప్పాడు.

యంగ్ రోదసీ యాత్ర జరపడం ఇది రెండవసారి.

అంతరిక్ష యాత్రికులు భూకక్ష్యలో నుంచి భారత కాలమానం ప్రకారం నేటి తెల్లవారుఝామున 1.57 నిమిషాలకు బయటపడి పంపని వుంటుంది.

చంద్రనౌక చంద్రమండలంపై నిర్వాత ప్రాంతంలో దిగవలసివుంది. ఆ ప్రాంతానికి 17 వ శతాబ్ది ఫ్రెంచి తత్వవేత్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన "డెస్కార్టేస్" పేరు పెట్టారు.

అంతా సవ్యంగా జరిగిన పక్షంలో గంటలో యంగ్, డ్యూక్‌లు తమ చంద్రనౌక "ఓరియన్" నుంచి చంద్రమండలంపై దిగి తమ 21 గంటల పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

చంద్రుని కక్ష్యలో ప్రవేశించడానికి ముందు అపోలో-16 భూమిచుట్టూ ఒకటిన్నర పాట్లు ప్రదక్షిణం చేయవలసివుంటుంది.

తమిళనాడు టూరిజం మంత్రి శ్రీ కె. రాజారాం ఏప్రిల్ 16వ తేదీన మాట్లాడుతూ, పారిశ్రామిక సంఘ ప్రజాకోశ్య సమస్యలను ప్రజలు ఉదాసీనత వహించడం శోచనీయమని చెప్పారు.

సోషలిస్టు పార్టీనుంచి రాజ్‌నారాయణ్ సస్పెన్షన్

జాతీయ అడ్‌హాక్ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16—

పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేసినందుకు ఆరు నెలలపాటు శ్రీ రాజ్‌నారాయణ్‌ను పార్టీనుంచి బహిష్కరించడానికి నేటి రాత్రి నిర్ణయించడంతో పదినెలల క్రితం ఏర్పడిన సోషలిస్టు పార్టీ తీవ్ర విచ్ఛిత్తిని ఎదుర్కొంది.

జాతీయ అడ్‌హాక్ కమిటి మెజారిటి నిర్ణయాన్ని ప్రకటించిన వెంటనే ఈ ప్రకటనకు వ్యతిరేకులకు తగిన సమాధానం ఇవ్వవలసిందని శ్రీ రాజ్‌నారాయణ్ పార్టీ కార్యకర్తలను కోరారు.

శ్రీ రాజ్‌నారాయణ్‌పై తర్వ తీసుకోవాలని శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని జాతీయ అడ్‌హాక్ కమిటీ సమావేశంలో చర్చకు తీసుకొనగానే పార్టి సంయుక్త కార్యదర్శి శ్రీ రమాశంకర్ కౌశిక్ సమావేశం నుంచి వాకౌట్ చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకొన్నారు.

రోజంతా చర్చలు జరిపిన తరువాతనేటి రాత్రి మెజారిటీఓటుతో శ్రీరాజ్‌నారాయణ్‌ను పార్టి నుంచి ఆరు నెలలపాటు సస్పెండ్ చేయాలని అడ్ హాక్ కమిటి నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని ప్రకటించిన పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ మధూలిమాయే ఓటింగ్ వివరాలను తెలియజేయలేదు. ఈ తీర్మానాన్ని పెద్ద మెజారిటితో ఆమోదించినట్లు ఆయన తెలియజేశారు.

తన ప్రవర్తనకు సంజాయిషీ వెలిబుచ్చి, భవిష్యత్తులో పార్టి క్రమశిక్షణను అనుసరిస్తానని హామీయిచ్చినట్లయితే శ్రీ రాజ్‌నారాయణ్‌పై సస్పెన్షను రద్దు చేసే అధికారాన్ని జాతీయ అడ్‌హాక్ కమిటి ప్రధానకార్యదర్శికి ఇచ్చింది.

పార్టి నాయకత్వంతో సంప్రతించకుండా, కాంగ్రెసు అనుమతితో రాజ్యసభ డిప్యూటి చైర్మన్ పదవికి ఆమోదించినందుకు మరి ఒక పార్టీ నాయకుడు శ్రీ జి. మురహరి ప్రవర్తన పట్ల కమిటీ తన ఆగ్రహాన్ని వెలిబుచ్చింది.

శ్రీ మురహరి నుంచి సంజాయిషీ కోరే అధికారాన్ని ప్రధాన కార్యదర్శికి ఇచ్చారు.

శ్రీ మురహరి గత వారంలో రాజ్యసభ డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

బీహార్ విధాన సభకు ఎన్నికలో అభ్యర్థులను వ్యతిరేకించినందుకు మరి ఎనిమిది మంది పార్టి శాసనసభ్యులకు సంజాయిషీ నోటీసులు జారీచేసే అధికారాన్ని కూడా కమిటీ ప్రధాన కార్యదర్శికి ఇచ్చింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ కర్పూరీ ఠాకూర్‌తో సంప్రతించకుండా ప్రధాన కార్యదర్శి శ్రీ దండావతే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని శ్రీ కౌశిక్ వాదించారు. కాని ఆ ఆరోపణను శ్రీ దండావతే ఖండించారు.

క్రమశిక్షణ విషయం మొత్తం పరిశీలించు కమిటీ వేయాలని శ్రీ హెచ్. వి. దాసుర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కమిటీ సెక్రటరీ ఓటుతో త్రోసివుచ్చింది.

శ్రీ రాజ్‌నారాయణ్ చద్దమదార్లు కమిటీ సమావేశాన్ని బహిష్కరించారు.

"ఆనందంగా ఉంది"

పార్టి నుంచి తనను సస్పెండ్ చేసినందుకు సంతోషంగా ఉన్నదని శ్రీ రాజ్‌నారాయణ్ ప్రకటించడం జరుగుతున్నది.

సముద్రాంతర కమ్యూనికేషన్ల రవాణా పెరుగుదల

1971-72 వార్షిక నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— సముద్రాంతర కమ్యూనికేషన్ల రవాణా బాగా పెరిగినట్టు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ 1971-72 సంవత్సరానికి సమర్పించిన వార్షిక నివేదిక వలనట్టి తెలుస్తున్నది.

రేడియో టెలిఫోన్ సర్వీసులు 1950-51 సంవత్సరంలో సుమారు 62 వేల నిమిషాల సర్వీసు వుండే కాగా 1971-72 లో 12.64 లక్షల నిమిషాలకు పైగా వుంది.

రేడియో ఫోటో రవాణా అదే కాలంలో 27 వేల చదరపు సెంటీ మీటర్లనుంచి 13.45 లక్షల చదరపు సెంటీ మీటర్లకు పెరిగింది.

టైరిలెక్స్ ద్వారా పంపించిన మాటలు 7 కోట్ల నుంచి 11.33 కోట్లకు పెరిగాయి.

సముద్రాంతర కమ్యూనికేషన్ల సర్వీసు వల్ల మొత్తం ఆదాయం ఎనిమిదిన్నర, అంటే 1.41 కోట్లనుంచి 3.41 కోట్ల రూపాయలకు పెరిగింది. విజయ లాభం 1971-72 సంవత్సరంలో 3.49 కోట్ల రూపాయలు వుంటుందని అంచనా వేస్తున్నారు.

గాంధీగంజ్ వద్ద వ్యాపారం స్తంభన

హైదరాబాద్, ఏప్రిల్ 17— అయిదు గుడు కాదా అడ్డీ వర్తకులు తాము దివాలా తీసినట్లు ప్రకటించడంవల్ల జిల్లా మొత్తంలోకి పెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన గాంధీగంజ్‌లో వ్యాపారం స్తంభించిపోయింది. రైతులకు, పైగ్రామాలకు వడ్డీ వ్యాపారస్తులకు ఈ వర్తకులు దాదాపు పది లక్షల రూపాయలవరకు చెల్లించవలసివుంది.

సుమారు నుండి మరి కొంతమంది వర్తకులు కూడా పీకు చూసిన కష్టాన్ని అనుభవించబోతున్నట్టుభావిస్తున్నారు. వర్తకులమధ్య విశ్వాసాలు సన్నగిలి, సగటు చెల్లింపులేకుండా వ్యాపారం సాగిస్తుండడం దీనికి తోడు కావడం వల్లనే ప్రతి సంవత్సరం ఇలా జరుగుతున్నదని వర్తకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

పంచాయతీరాజ్ తీరుతెన్నులపై పరిశీలన

ప్రధానికి శ్రీ నాథూరాం మీర్ధా సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— పంచాయతీరాజ్ సంస్థలు పనిచేసే తీరుతెన్నులను పరిశీలించడానికి జాతీయ వ్యవసాయ కమిటీని కోరడం సముచితంగా వుంటుందని పీపుల్స్ కాంగ్రెసు పక్షనేత శ్రీ నాథూరామ్ మీర్ధా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సూచించారు.

ప్రభుత్వం ఈ సూచనను అంగీకరించిన పక్షంలో, ఇంకా అయిదు మాసాలలో జరుగనున్న పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరవలసి వుంటుందని శ్రీ మీర్ధా ప్రధానికి వంపిన ఒక "నోట్"లో పేర్కొన్నారు.

ఒకసారి ఎన్నికలు జరిగి, కొత్త పంచాయతీ ప్రతినిధులు ఏర్పడినట్లయితే పంచాయతీరాజ్ విధానంలో మార్పులు ప్రవేశపెట్టడం కష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మీర్ధా ఈ సమస్యకు ధైర్యంగా జవాబు ఎలా చేస్తున్నారు.

1959 లో ప్రారంభించిన అనేక పంచాయతీరాజ్ సంస్థలపై జరిపిన అనేక పరిశీలనలపలి, వ్యవసాయకంగా ఆ సంస్థలు అనుకున్న పరిణామం సాధించలేకపోయినట్లు శేష తెల్పిస్తుందని శ్రీ మీర్ధా పేర్కొన్నారు.

దిన్నతరహా నీటి పారుదల, అడవుల పెంపకం, పశువుల పెంపకం, పాడి పరిశ్రమ, పనిముట్లు, పశుగ్రాస

"శ్రీ వీరేశలింగం ఒక మహా సంస్థ"

రాజమండ్రిలో శ్రీ కందుకూరి జయంతి సభలను ప్రారంభిస్తూ శ్రీ భాట్టం అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) రాజమండ్రి, ఏప్రిల్ 17—

నవయుగ వైతాళికుడు శ్రీ కందుకూరి వీరేశలింగం 124 వ జయంత్యుత్సవాలను నిన్న రాత్రి ఇక్కడ ప్రారంభిస్తూ రాష్ట్ర మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి శ్రీ వీరేశలింగాన్ని ఒక మహాసంస్థగా అభివర్ణించారు.

శ్రీ వీరేశలింగం స్థాపించిన ఆనంద గార్డెన్సులో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ కందుకూరి పెద్ద విద్యావేత్త అని, సాంఘిక సంస్కర్త అని, సనాతన కట్టుబాట్లను ప్రశ్నిస్తున్న శ్రీ వేదాంతులను పారిపోతే పెట్టి అని పేర్కొన్నారు.

బందగొండితనాన్ని, బోగం వేషాలు వంటి సాంఘిక దురాచారాలను విమర్శిస్తూ అయన అనేక గ్రంథాలు రచించారని, వర్తమాన కాలంలో ప్రబలుతున్న సాంఘిక వ్యభిచార శక్తులను, అన్యాయాలను, దుష్టపు ఆలోచనలను అరికట్టడానికి ప్రజలు శ్రీ వీరేశలింగం ఆశయాలను అలవర్చుకోవాలని మంత్రి విజ్ఞప్తిచేశారు. శ్రీ వీరేశలింగం జయంత్యుత్సవాన్ని చక్కగా నిర్వహించడంలో జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య కృషిని అయన ప్రశంసించారు.

వీరేశలింగం జయంత్యుత్సవకమిటీ ప్రెసిడెంటు, జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కవీసంఘపట్టే సంవత్సరం నాటికన్నా వీరేశలింగం ఆశయాలు విశ్వాలను ఆచరణలోకి తెచ్చేందుకు ప్రభుత్వాన్ని అంగీకరింపజేసేటట్టు చేయవలసినదిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, రాష్ట్ర గవర్నరు శ్రీ బందూరాయుడేశాయ్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య, రాష్ట్ర మంత్రులు పంపిన సందేశాలను శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు చదివి వినిపించారు. శ్రీ వీరేశలింగం ఆత్మకథ ఇంగ్లీషు అనువాదాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు విడుదలచేశారు. శ్రీయుతులు వాలాంత్రపు రజనీకాంతరావు, బోయి భీమన్న, బత్తుల మల్లిఖార్జునరావు ప్రసంగించారు. శ్రీమతి సత్యవతి, కందుకూరి వీరేశలింగం అవార్డు శరణాలయంలో వారికి వీరేశలింగం బహూకరించారు

శ్రీ వీరేశలింగం కాంస్యవిగ్రహం ఆవిష్కరణ

ఏ ఆశయాల సిద్ధికోసం శ్రీ వీరేశలింగం తన జీవితాన్ని అంకితం చేశారో వాటిని ఆచరణలోకి తెచ్చేటట్టు రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా రాజమండ్రి పౌరులు కృషిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న ఉదయం శ్రీ వీరేశలింగం థీసిస్ జూనియర్ కళాశాల ఆవరణలో, శ్రీ కందుకూరి వీరేశలింగం కంచు విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు.

రాష్ట్ర సహకార శాఖమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, మహాత్మా గాంధీకి పూర్వమే హరిజనుల శ్రేయస్సును శ్రీ వీరేశలింగం పాటుపడ్డారని, ఆంధ్రులకే కాకుండా మొత్తం దేశానికి అయన కాంతికిరణం వంటివారని పేర్కొన్నారు.

వీరేశలింగం థీసిస్ జూనియర్ కాలేజీ కార్యదర్శి శ్రీ మేడూరి సత్యనారాయణ వివేచిక సమర్పిస్తూ, ఈ విగ్రహం నెలకొల్పడానికి అయిదువేల రూపాయలు ఖర్చు అయ్యాయని, లక్షయాభయివేల రూపాయల డిపాజిట్ కట్టాల్సిన నిధులు లేకుండా, ఈజూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలగా మార్చేటట్టు చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ లింగం మాలకొండయ్య "సాహిత్యజ్యోతి" కళాశాల సంచికను విడుదల చేశారు.

శ్రీ వీరేశలింగం పేరుతో ఈ కళాశాలను అన్ని హంగులతోకూడిన డిగ్రీ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడంలో తన సహకారం పూర్తిగా పుంటుందని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి హామీ ఇచ్చారు.

శ్రీయుతులు ఎం. లక్ష్మీపతి, కె. నాగిరెడ్డి మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

శ్రీ వీరేశలింగం గ్రంథాలు, అయన జీవితంపై, ప్రబోధాలపై ఇతరులు రచించిన గ్రంథాలతో కూడిన పుస్తక ప్రదర్శనాన్ని తొలుత శ్రీ బోయి భీమన్న ప్రారంభించారు.

కవి సమ్మేళనం

ఈ సందర్భంగా, గొప్పకవి గ్రంథాలయంలో, శ్రీ వీరేశలింగంపై కవి సమ్మేళనం జరిగింది. కాకాని పేరిట ప్రచార శాఖ జిల్లా సహకారంతో ఆంధ్రకేసరి యువజన సమితి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆకాశవాణి, విజయవాడ కేంద్రం డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు అధ్యక్షత వహించిన ఈ కవి సమ్మేళనం కార్యక్రమాన్ని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభించారు.

శ్రీయుతులు రజనీకాంతరావు, లింగం మాలకొండయ్య, బోయి భీమన్న, అవంత్స సోమసుందర్, అద్దేపల్లి రామమోహనరావు, జాషువా, సన్నిధానం నరసింహశర్మ, శ్రీమతి అద్దేపల్లి వివేకానంద దేవి, ఎ. జి. హేమలత, ఎస్. చంద్రమతీదేవి ఇందులో పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. కేదారీశ్వరుడు కవులను సన్మానించారు.

క్షేత్ర ప్రచార శాఖ అధికారి శ్రీ పి. అశోకరావు తొలుత స్వాగత వచనాలు పలికారు.

హరిజన కాలనీ ప్రారంభం

రాజమండ్రి, ఏప్రిల్ 17— ఇక్కడికి అయిదుమైళ్ళ దూరంలో తొర్రేడు వద్ద రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న ఒక హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. ఒక్కొక్క గృహానికి 17 వందల రూపాయల చొప్పున ఖర్చుచేసి ఈ కాలనీలో మొత్తం 23 గృహాలను నిర్మించడం జరిగినది.

స్వాతంత్ర్యానంతరం హరిజనుల పరిస్థితులలో పెద్ద మార్పు వచ్చింది. స్వాతంత్ర్యం రాకపూర్వం వెనుకబడిన కులాలవారిని అంటరానివారుగా పరిగణించేవారని, ఇప్పుడు కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధీ, రాష్ట్రంలో శ్రీ పి. వి. నరసింహారావు, హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన కులాల ఉన్నతోద్ధరణకు ప్రతిపూనారని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు పేర్కొన్నారు. మంత్రి మండలికి నలుగురు హరిజనులను తీసుకున్నందుకు శ్రీ పి. వి. నరసింహారావుకు అయన కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లాకలెక్టర్ శ్రీ మాలకొండయ్య ప్రసంగిస్తూ హరిజనులకు, గిరిజనులకు తదితర వెనుకబడిన కులాలవారికి ఈ జిల్లాలో నాలుగువేల ఒక్క గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

అంతకుముందు ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలో కాటేరువద్ద 25 గృహాలతో కూడిన హరిజన కాలనీకి సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

తేలప్రోలులో పన్నుల వసూళ్ళు

తేలప్రోలు, ఏప్రిల్ 17— కృష్ణాజిల్లా తేలప్రోలు పంచాయతీకి రావలసిన 1971-72 పన్నులన్నిటి ఎవిధమైన ఆటంకాలు లేకుండా సర్పంచ్ శ్రీ తియ్యగూర వజ్రారెడ్డి పర్యవేక్షణలో కార్య నిర్వాహణాధికారి శ్రీ శేషా పాండురంగాచార్యులు ఏప్రిలు 17 లోపు పూర్తిగా వసూలు చేయించారు.



హైదరాబాద్‌లో మొన్న అత్యాచారానికిలోనైన విద్యార్థి నాయకుడు శ్రీ జార్జి రెడ్డి భౌతికకాయాన్ని ఖననం చేయడానికి ఊరేగింపుగా తీసికొని వెళ్ళినప్పటి చిత్రం

తూర్పు కోస్తాలో పది మత్స్య పరిశ్రమ కేంద్రాలు

సర్వే ప్రారంభమైనట్టు బందరు సన్మాన సభలో మంత్రి శ్రీ మండలి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఏప్రిల్ 17—

మత్స్య పరిశ్రమ కేంద్రానికి పదిలక్షల రూపాయల వ్యయంతో తూర్పు కోస్తా ప్రాంతంలో మొత్తం పది కేంద్రాలను నెలకొల్పడానికి సర్వే ప్రారంభమైందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం సహాయంతో 60 లక్షల రూపాయల వ్యయంతో బందరులో చేపల హార్బర్‌ను నిర్మించే ప్రతిపాదన కూడా కలదని అయన అన్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ కృష్ణాజిల్లా వాణిజ్య మండలి తరపున చైర్మన్ శ్రీ ఎస్. శ్రీధరం సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ మంత్రి శ్రీ మండలి అలా వివరించారు.

చేపలు పట్టడంలో శిక్షణకోసం కాకినాడలోగల పాఠశాలవంటి సంస్థనే బందరులో కూడా నెలకొల్పడం జరుగుతుందని ప్రకటించారు.

బందరులో పడవల నిర్మాణ కేంద్రం ఏర్పడగలదని రాష్ట్ర మత్స్య పరిశ్రమాభివృద్ధి మంత్రి తెలియజేశారు.

బందరును మత్స్య పరిశ్రమ కేంద్రంగా అభివృద్ధిచేయడానికి చర్యలు గైకొనగలమని అయన అన్నారు.

బందరు రేవును అభివృద్ధిచేసే విషయంలో కేటాయించిన మొత్తాన్ని వచ్చిన యోగం చేయడానికి సకల చర్యలు గైకొనగలమని మంత్రి శ్రీ మండలి పేర్కొన్నారు.

ఎగుమతి, దిగుమతులలో బందరు రేవును ప్రోత్సహించవలసిందని కూడా కోరారు.

వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ ఆర్. డి. ఎర్. నరసింహమూర్తి వందన సమర్పణ కావించారు.

బందరు, గుడివాడ, దివి తాలూకాలకు సేద్యపు నీరు

బందరు, గుడివాడ, దివి తాలూకాలలో పర్యటించినప్పుడు రెండవ పంటకు ఎదురవుతున్న ఆందోళన తెలిసింది. సేద్యపు నీటివసతియైన ఇరిగేషన్ మంత్రితో సంప్రతింపగా అయిదు వందల క్యూసెక్కుల నీరు విడుదల చేయడానికి అంగీకరించారని అదర్శ విద్యాలయం భూమిపూజ కార్యక్రమోత్సవ సభలో శ్రీ మండలి ప్రకటించారు.

బందరు కోస్తా పట్టణం కనుక తెలుగు బోధనా భాషగల పాఠశాలను నెలకొల్పడం తగునని సూచించినట్టు ప్రకటించారు.

ప్రకటన భవన నిర్మాణానికి నిధులు సమకూర్చినట్లయితే ప్రభుత్వం ఉచితంగా స్థలాన్ని మంజూరు చేయగలదని కూడా అయన అన్నారు.

హరిజనులు, వెనుకబడిన కులాల విద్యార్థులకు హాస్టల్స్‌ను ప్లాకు తాలూకా స్థాయిలో నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని అన్నారు.

ప్రస్తుత విద్యా విధానంలో మార్పుకు అవశ్యకత కలదని అన్నారు

తొలుత స్కూలు ప్రెసిడెంట్ శ్రీ వి. రంగారావు స్వాగతం చెప్పారు.

సభకు కొనసీమమండలి అధ్యక్షులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను తయారు చేసేటప్పుడు ఉపాధ్యాయుల అభిప్రాయాలు సేకరించాలని అన్నారు.

గ్రామాలలో విద్యావసరాలపై అంతర్జాలు చేయడానికి తమిళనాడులో ప్రత్యేక కమిటీలను నియమించినట్లే ఆంధ్రప్రదేశ్‌లో కూడా నియమించాలని సూచించారు.

విద్యా స్థాయిని పెంచడానికి కృషి జరగాలిదే డిగ్రీ కోర్సు విధానాన్ని రద్దు చేయడం సమర్థనీయం కాగలదని కూడా శ్రీ కోటేశ్వరరావు సూచించారు.

తిరుపతిలో త్వరలో మ్యూజియమ్ ఏర్పాటు

ప్రతి పెద్దపట్టణంలో స్టేడియం నెలకొల్పే యోచనకలదని మంత్రి శ్యామారావు వెలడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తిరుపతి, ఏప్రిల్ 17—

తిరుపతి పట్టణంలో త్వరలో మ్యూజియం ఏర్పడగలదని రాష్ట్ర క్రీడా వ్యవహారాల మంత్రి శ్రీ శ్యామారావు ప్రకటించారు.

గ్రామీణ యువజనులలో క్రమశిక్షణ చైతన్యం కలుగజేయడానికి అటలను ప్రోత్సహించాలని అన్నారు.

తిరుపతిలో స్టేడియం నిర్మాణం జరిగే పనిని చూడగలనని మంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమైన అన్ని పట్టణాలలోను స్టేడియాలు నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని కూడా శ్రీ శ్యామారావు తెలియజేశారు.

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను ఇతోధికంగా చేపట్టడానికి చిన్న మొత్తాల పెట్టుబడి ఉద్యమాన్ని హెచ్చుగా ప్రోత్సహించాలని కూడా సూచించారు.

చిత్తూరు జనపథంలో శాఖాధికారి శ్రీ చంద్రశేఖర్‌లో అటల నిర్వహణ గురించి చర్చలు జరిపారు.

హేమగెడ్డ లిఫ్ట్ ఇరిగేషన్

పథకానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం

గద్వాల, ఏప్రిల్ 17—

మహబూబ్‌నగరానికి అరవై మైళ్ళ దూరంలోగల హేమగెడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన బహిరంగ సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ అన్వారి, జిల్లా కలెక్టర్ శ్రీ వడుల్లా పయీద్, గద్వాల సబ్ కలెక్టరు హరిశ్చంద్ర ఆరా, అధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు.

వీరాంజనేయ సహకార లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అధ్యక్షులు శ్రీ హనుమంతరెడ్డి స్వాగతపత్రం సమర్పించారు.

ఈ పథకం వల్ల 300 ఎకరాల భూమి పారుదలకి రాగలదని అన్నారు.

పథకానికి 80 వేల రూపాయలు వ్యయమైందని, ఎరువుల కొనుగోలు కోసం లక్ష రూపాయలు అప్పుకావాలని సహకార సంఘాల రిజిస్ట్రార్‌ను కోరినట్టకూడా తెలియజేశారు.

ఉప ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఈ ప్రాంతం వెనుకబడిన పరిస్థితి వ్యయంగా చూపినట్టు చెప్పారు.

గద్వాల ప్రాంతం అభివృద్ధికి చేసిన విజ్ఞాపనలు పన్నెండేని పరిశీలించగలనని హామీ ఇచ్చారు.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం కాయకల్పం ప్రయత్నిస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

ఈ సభకు హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ అన్వారికి కూడా స్వాగత పత్రం సమర్పించారు.

అత్యుత్తమ ప్రభుత్వ అనువతికి లేడీ డాక్టర్లను నియమించవలసిందిగా అధికారులను ఆదేశించగలనని మంత్రి శ్రీ అన్వారి హామీ ఇచ్చారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి ప్రసంగిస్తూ, మహబూబ్‌నగరం జిల్లాకు ఇరిగేషను సౌకర్యాలు లేవని, పనులు కూడా లేవని పేర్కొన్నారు.

అవసరమైనచోట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రారంభించాలని శ్రీ రెడ్డి కోరారు.

తొలుత శ్రీ సుబ్బారెడ్డి వచ్చినప్పుడు రాగానే జిల్లా కలెక్టరు, పరిషత్ చైర్మన్ స్వాగతం చెప్పారు. అధికార అనధికార ప్రముఖులను మంత్రికి పరిచయం చేశారు.

మహబూబ్‌నగరంలో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. చంద్రయ్య మంత్రికి తెలియజేశారు.

కొరత నివారణకు ధాలాసాగర్ పథకాన్ని కాని, మైనవరం పథకాన్ని కాని ప్రారంభించాలని కూడా శ్రీ చంద్రయ్య సూచించగా ఈ ప్రతిపాదనను పరిశీలించగలనని శ్రీ సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.

పత్తికొండలో కాలేజి భవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఏప్రిల్ 17— పత్తికొండలో జూనియర్ కాలేజి భవనానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ, రాయలసీమలో కరవు నివారణకు 15 సంవత్సరాల పథకాన్ని అమలు పరచడానికి కోట్ల రూపాయల వ్యయంతో రాయలసీమ అభివృద్ధి బోర్డు ఏర్పడుచేసినట్టు ప్రకటించారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డుకు కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు ఇవ్వగలదని అన్నారు.

కేంద్రం నుంచి నిధులు ఇతోధికంగా పేరకించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయగలదని కూడా శ్రీ సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోషలిస్టు కార్యక్రమాలను అమలుపరచడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాయని అన్నారు.

పత్తికొండ జూనియర్ కాలేజికి మార్కెటింగ్ మంత్రి శ్రీ డి. ముత్యాలస్వామి శంకుస్థాపోత్సవం చేశారు.

విద్యావంతులందరికీ ఉద్యోగాలే కాదా

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

తూర్పు గోదావరిజిల్లా కపిలేశ్వరపురంలో నిర్వహించే ప్రత్యేక అభినయ తరగతులకు సంగీత విద్వాంసులు కావలెను.

1. గాత్రం — మంచి గాత్రముగలది. వాద్యములో పాడుటకు అనుభవముగల స్త్రీలుగాని పురుషులుగాని
2. మృదంగం — అ. భరత నాట్యానికి వాయించు అనుభవము
   ఇ. పాలా, శ్రీకాకుళం జిల్లాలోని భాగవత సంప్రదాయ మృదంగంబాబి తెలిసినవారు

తరగతులు నడుచుకాలములో భోజనవసతి సౌకర్యములు ఉచితము. తరగతులు నడుచుకాలము 6 నెలలు. కావలసిన నెలసరి వేతనము. ఇతర వివరములతో సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, సైఫాబాద్, హైదరాబాద్-4 చిరునామాకు దరఖాస్తులు పంపవలెను.

చర్మ వ్యాధులు

ఆర్. శంకరనారాయణన్, బి.ఎ., బి.ఎల్.,

సిద్ధవిధానంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా, దద్దుర్లు, పొట్లుట, రసికాడుట, ప్సోరిసిస్, (స్కాలీ ఫార్మేషన్) పుర్రుజ్ఞానం లేకపోవుట, నల్లమచ్చలు యింకా యితర దీర్ఘ చర్మవ్యాధులకు విశిష్టమైన చికిత్సలను రచిపెట్టారు. రోగులు అయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని మందులు తీసుకోవచ్చు.

గమనిక : అయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో వ్రాసి, మందులను పోస్టుద్వారా తెప్పించుకోవచ్చు.

గుంటూరు	:	19.4.72. ఉడిపి శ్రీకృష్ణ భవన్.
చీరాల	:	20.4.72. జీవన్ లాడ్జి.
ఒంగోలు	:	21.4.72. హోటల్ అభిలాష్.
నెల్లూరు	:	22.4.72. కోమల లాడ్జి.
తిరుపతి	:	23.4.72. హోటల్ భీమాస్

Ananda Vaidyasalai,
PALANI, (Tamil Nadu)

శ్రీకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 19

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.04 భక్తిరంజని. 6.55 ప్రబోధగీతాలు. 7.15 షేక్ చిన్నపీరాలి కారిగెట్. 8.20 హైదరాబాద్ వార్తలు. మ॥ 12.05 షేక్ చిన్నపీరాలి కారిగెట్. 1.10 వనితా వంటలు. 1.30 మహిళా సమాజము. సా॥ 6.30 తల్లవల్లి కృష్ణమూర్తి. 6.15 లలిత సంగీతం. వి. వట్టాబిరామశర్మ. 6.25 వ్యవసాయదారులకు. 6.30 జానపదగీతాలు. 6.45 వెలుగుబాట. 6.55 కబుర్లు. 7.15 వంటసీమలు. 7.45 నాటిక. 8.15 ఉభయ కుశలోపరి. 8.30 లలితసంగీతం. 8.35 ఇదే ఇన్ పార్లమెంట్. 9.15 లలితసంగీతం వి. వటాబిరామశర్మ. 9.30 సేవనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్. 9.15 ప్రాంతీయ సంగీతం. 10. తల్లవల్లి కృష్ణమూర్తి.

హైదరాబాద్-ఎ (405.4 మీ)

ఉ॥ 6.10 భక్తిరంజని. 6.45 వాద్య సంగీతం. 6.55 పాడి-పంట. 7.15 గాన సుధ-అరియక్కుడి రామానుజ అయ్యంగార్. పోలేటి వెంకటేశ్వరు. 7.45 నగరవాణి. 8.20 వి. సరస్వతి. వీణ. మ॥ 1.10 వాద్య గోష్ఠి. 1.30 మహిళా సమాజము. సా॥ 6.30 విజయవాడవారు. 6.25 వ్యవసాయదారులకు. 6.30 గ్రామసీమలు. 7.15 ఇల్లాలికి. 7.45 ఆ రోజుల్లో, నాటిక రచన: రాపూరి భద్రాచల. 8.15 వి. సరస్వతి వీణ. 9.30 సేవనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్. 9.45 మళ్ళీ సేవనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్.

హైదరాబాద్-బి (217.4 మీ)

ఉ॥ 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్. 7.45 యూనివర్సిటీ ఆఫ్ ది ఎయిర్. మ॥ 2.00 కాషాతరంగ్: విలయ విద్వాంసుడు. 2.30 శాస్త్రీయ సంగీత్. సా॥ 5.30 హిందుస్థానీ సంగీతం. 6.40 తర్జ. 7.20 వర్లెవటు. 7.50 విజ్ఞవీధి 8.35 ఇదే ఇన్ పార్లమెంట్.

మద్రాస్-ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతామృతం: ఎం. కె. ఎ. నటరాజన్: క్లారినెట్ 7.25 సంగీత మంజరి: టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం: వి. దూదామణి. అనంతలక్ష్మి. శతగోపన్. 7.45 దుక్కిటి రాజగోపాలన్. మ॥ 12.04 ఎ. సుబ్బయ్య: వి. యోగ. 12.50 మెలిడీస్: జె. వసంత. 1.04 శ్రీలకు. 1.30 గాత్రం. 2.10 వాద్యగోష్ఠి. 2.30 గాత్రం. సా॥ 5.04 వీణావాగలక్ష్మి. 6.30 వాద్య సంగీతం. 7.30 వ్యవసాయదారులకు. 8.04 నాటిక. 8.30 వీణావాగలక్ష్మి. 9.15 ఇళై చెల్వం: నిర్వహణ. డి. కె. జయరామన్. 9.45 సీరియల్ నాటిక. 10.00 విరుందిన్ కేట్టపై.

మద్రాస్-బి (127.4మీ.)

ఉ॥ 7.45 రవీంద్ర సంగీత్. మ॥ 12.40 వాద్యసంగీతం. 12.50 మద్రాస్ ఎ వార్తలు. సా॥ 6.30 అభిరామ్ సేవ రీతి నాటిక రచన: సత్యం శంకరమంచి. 7.15 ఇలయభారతం. 9.15 ప్రాట్‌లైట్. 9.30 సేవనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్.

రైతు సోదరులారా!
అధిక పంట! అధిక లాభం!
అత్యధికమైన పోషక పదార్థాలు
తగు పాళ్లతో, ఆదా చేకూర్చేలా
సరిక్రొత్త
గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14

అన్ని పైరులకు అనువైనది. ఎరువు నిమిత్తం చేసే ప్రతి రూపాయి ఖర్చుకు అధికంగా పోషక పదార్థాలను అందించేది. చిన్న చిన్న గుళ్లుగావుండి పొలంలో చల్లటానికి బహు వీలుగా వుండేది. రవాణా నిల్వల విషయంలో ఆదా చేకూర్చేది.

లాభసాటి గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14

ఖాస్వరాష్ట్రం ఎక్కువగా అవసరమైన, వేరుశెనగ వంటి పైరులు, మిర్చి, పొగాకు, బంగాళదుంప, కొన్ని దేశవాళీ వరి రకములు, మరియు ప్రత్తి, చెరకు గింజల పైరులకు సాటిలేని మేటి ఎరువు ఈ క్రొత్త గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14.

చేనుకు చేప, రైతుకు రొఖ్ఖం — గ్రోమోర్

ఇతర వివరములకు మీకు దగ్గరలోనున్న కోరమాండల్/ప్యారి ప్రతినిధులను సంప్రదించండి.

coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, నక్కలపేటి రోడ్, ఒంగోలు-3

AIYARS-CF. 369 TL

కొత్త సంవత్సరపు తగ్గింపు అమ్మకం

వెలత రు. 5/- బాయిదాలపై ప్రసిద్ధిచెందిన 1972 మోడలు. 5వలు గ్యారంటీ లెదర్ ఫ్రూప్, ఆల్‌వరల్డ్ ట్రోఫిబా ట్రాన్సిస్టరు కొనండి. అందమైన కాబినెట్‌లో మెరుపు కలర్‌లో లభిస్తుంది. ధర రు.165/-లకు తగ్గించబడినది. కొనుగోలుదారు వారి పూర్తి పేరు వరుసైన చిరునామా ఇంగ్లీషులో వ్రాయాలి. వస్తువులు పార్సిలుద్వారా సంపబడును.



AIR LINKERS (AJ)
Post Box No. 719, New Delhi-1

నేడే చూడండి!

లక్ష్మీ ఫిలింస్

రైతుకుటుంబం

లక్ష్మీ ఫిలింస్

విజయవాడ, గుంటూరు: వైజాగ్:

22 శుక్రవారం నుండి ప్రారంభం!

Amar Prem

శక్తి ఫిలింస్

అమర్ ప్రేమ్

తన్నీరు నాగేశ్వరరావు

నిర్మాత: దర్శకుడు శక్తి సామంత్

వెంకటు రమణా రిలీజ్

గోడ్రెజ్ సోప్ కంపెనీ పోటీ

బొంబాయి, ఏప్రిల్ 17— గోడ్రెజ్ సోప్స్ సంస్థ తన ఉత్పత్తులలో ఒకటి అయిన 'ఫ్రెష్కా బ్యూటీ టాల్కమ్' ప్రచారంలకి తీసుకొనివెళ్లడానికి ఒక పోటీని నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా వివిధ దేశాలకు చెందిన అందమైన యువతుల బొమ్మలతో ఒక చిన్న ఆల్బమ్‌ను విడుదల చేసింది.

పోటీలో పాల్గొనేవారు, బొమ్మలలోని యువతులు ఎలానా ఎలానా దేశానికి చెందిన వారని గుర్తిస్తూ ఫ్రెష్కా గురించి ఒక ముక్తపదాన్ని వ్రాయాలి. ఈ పోటీ ప్రజల బహుమతి గ్రహీతకు జీవితంలో లభించని ఒక మహదవకాశం అందివస్తుంది. అది స్వంత ఖర్చు చేసుకుండా యూరప్ దేశాలలో ఏ అందమైన ప్రదేశాలను తిలకించి రావడం ఈ యూరప్ పర్యటనలో అయ్యే ఖర్చులు, అన్నిటినీ ఆయనకు చెల్లించడం జరుగుతుంది.

ట్రావెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్రెష్కా-టి వి ఐ. పరస్పరంగా యువతులను కలవకొంటి" పేరిట ఈ పోటీని నిర్వహిస్తాయి.

పోటీ విజేతలకు ఇంకా పెక్కు ఇతర ఆకర్షణీయమైన బహుమతులు లభిస్తాయి. బహుమతి పొందిన వ్యక్తికి కాశ్మీర్‌కు ఉచితంగా వెళ్ళిరావడానికి టికెట్లిస్తారు గ్రాడేజ్ రిసిడెంట్లు పోటీలో బహుమతులు పోస్టు, టాయిలెటరీలుగల పంచ కన్నా లేదని బహుమతులు ప్రకటించారు.

పోటీకి సంబంధించిన ఎంట్రీలు పంపడానికి వచ్చే జూన్ నెల 15 వ తేదీని ఆఖరు గడువుగా నిర్ణయించారు.

మైసూరు వ్యవసాయ మంత్రి శ్రీ కె హెచ్. పాటిల్ ఏప్రిల్ 16వ తేదీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు టూపాక్ పరీక్ష కేంద్రాలను ప్రారంభించడం ప్రభుత్వం అవిరామమని తెలియజేశారు.

రక్షణ నిధి క్రికెట్

రెస్టు ఆఫ్ ఇండియా విజయావకాశాలు

భారత విజేతల జట్టుచే లంచ్ వేళకు రెండు వికెట్ల నష్టానికి 117 పరుగులు

బొంబాయి, ఏప్రిల్ 17— రక్షణ నిధి క్రికెట్ పోటీలో విజయం సాధించడానికి 498 పరుగులు చేయవలసి వుండగా నేడు ఆట ఆఖరు రోజున రెస్టు ఆఫ్ ఇండియా నమయానికి భారత విజేతల జట్టు, రెస్టు ఆఫ్ ఇండియా జట్టుపై రెండు వికెట్ల నష్టానికి కేవలం 117 పరుగులు చేయగలిగింది.

రెస్టు ఆఫ్ ఇండియాకు చెందిన అబ్బాస్ ఇస్మాయిల్ తన అయిదవ ఓవర్‌లో రెండు వికెట్లను తీసుకొనడంతో, భారత విజేతల జట్టు ఏ దశలోనైనా విజయాన్ని సాధించగలదన్న నమ్మకం సన్నగిల్లింది.

ఒక రోజు వ్యవధిలో 356 పరుగులు చేయవలసివుండగా గత రాత్రి బాట కాకుండా వున్న జయంతీలాల్, బేగ్ వేట ఉదయం తిరిగి ఆట ప్రారంభించారు

భారత విజేతలజట్టు తన మొదటి వికెటును 71 వద్ద కోల్పోయింది. త్వరగా పరుగులు చేయకుండా స్పిన్నరు కిశాల్కర్, దురాలిల గడిగా ప్రయత్నించారు. అందువల్ల భోజన విరామసమయానికిముందు, రెండు గంటల వ్యవధిలో భారత విజేతల జట్టు 65 పరుగులు చేయగలిగింది. ఈ విధంగానే ఆట కొనసాగినప్పటికీ కావలసిన పరుగులు చేయడం కష్టమే అవుతుంది.

లంచ్ విరామసమయానికి, విజయం సాధించాలంటే ఇంకా 291 పరుగులు చేయవలసిన స్థితి వుంది. ఒకవేళ 210 నిమిషాల వ్యవధిలో ఈ లక్ష్యం సాధించడం జరుగుతే అది ఒక అద్భుతమే కాగలదు.

స్కోరు వివరాలు: రెస్టు ఆఫ్ ఇండియా జట్టు: మొదటి ఇన్నింగ్సు: అయిదు వికెట్లకు 441 పరుగులు (డిక్లేర్డ్).

రెండవ ఇన్నింగ్సు రెండు వికెట్లకు 187 పరుగులు (డిక్లేర్డ్) భారత విజేతల జట్టు. మొదటి ఇన్నింగ్సు: 220 పరుగులు.

రెండవ ఇన్నింగ్సు లంచ్ స్కోరు.

కె జయంతీలాల్, బ్యాటింగ్: 52. ఎ. ఎ. బేగ్ సి. సుధీర్ నాయక్, బి. ఇస్మాయిల్-33, ఇ. డి. సోల్కార్, బి. ఇస్మాయిల్-0. జి ఆర్. విశ్వనాథ్ బ్యాటింగ్-22, ఎక్స్‌ట్రాలు-5. మొత్తం రెండు వికెట్లకు 117 పరుగులు. వికెట్ల పతనం 1-71, 2-71

బౌలింగ్ వివరాలు: ఎ. ఇస్మాయిల్-17-4-38-2. ఆర్. ఉడా-2-0-20-0, యువ. దురాని 13-8-23-0. పి. కిశాల్కర్-19-8-31-10.

పశ్చిమ బెంగాల్ బాడ్మింటన్ జట్టు

బంగ్లాదేశ్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— ఇటీవల యుద్ధంవల్ల దెబ్బతిన్న ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు, పునరావాసానికి దన్నాన్ని సేకరించే నిమిత్తం, ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొనడానికి, పశ్చిమ బెంగాల్ బాడ్మింటన్ జట్టు ఒకటి బంగ్లాదేశ్‌ను త్వరలో సందర్శించనున్నట్టు బంగ్లాదేశ్ రేడియో పేర్కొన్నది.

హైదరాబాద్ జట్టుకు చాంపియన్ షిప్

దక్షిణమండలం బాడ్మింటన్ పోటీల ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 17— నిన్న ఇక్కడ సమాప్తమైన అఖిల దక్షిణమండలం బాడ్మింటను టోర్నమెంటులో శ్రీ రపి నాయక్ కప్పంగెలిచి హైదరాబాద్ జట్టుకు చాంపియన్ షిప్ లభించింది. శ్రీ సదాశివరెడ్డి నాయకత్వంలోని ఆంధ్రరాష్ట్ర జట్టు రెండవ స్థానాన్ని ఆక్రమించింది. హైదరాబాద్‌కు అయిదు పాయింటు, ఆంధ్రకు నాలుగు పాయింట్లు, మైసూరుకు రెండు, తమిళనాడుకు మూడుపాయింట్లు, పాండిచ్చేరికి ఒక పాయింటు రాగా, కేరళకు అసలు ఒక పాయింటు కూడా లభించలేదు.

నిన్న పాయింట్లు జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీమతి మజేటి బహుమతులు అందజేశారు. టోర్నమెంటు కమిటి కార్యదర్శి శ్రీ జి. ఆదినారాయణ నివేదిక సమర్పించారు

లక్ష్మీ ఫిలింస్ మెనేజింగ్ పార్టనర్ శ్రీ వి శివరామకృష్ణయ్య ప్రత్యేక సందేశను ఆవిష్కరించారు, ముగింపుసభ చైర్మన్ శ్రీ ఎస్. వి. గోపాలరావు, ప్రముఖబ్యాడ్మింటన్ ఆటగాడు శ్రీ జె. నీలకంఠయ్యను, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎ. రామమోహనరావును సన్మానించారు.

బాడ్మింటను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అహమ్‌ద్ పాషా ఈ సంవత్సరం నుంచి బ్యాడ్మింటన్‌ను అంతర్ కళాశాల టోర్నమెంటుగా ప్రవేశపెట్టినట్టు తెలియచేశారు

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ ఎస్ కొత్త ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. చంద్రశేఖరరావు వందనసమర్పణ చేశారు.

ప్రధానోపాధ్యాయుల అకౌంటెంట్ టెస్ట్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరీక్షల కమిషనర్ డిసెంబరులో నెలాఖరు, ట్రెయినింగ్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయినులకు నిర్వహించిన అకౌంటెంటులో దిగువ రిజిస్టర్ నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

5 8 9 19 21 25 27 30 31 34 37 55 56 57 61 64 70 77 79 80 81 82 89 92 93 95 96 97 98 104 05 08 14 15 16 21 నుంచి 26 28 30 35 37 38 39 40 41 44 45 46 47 48 51 55 56 65 68 71 73 75 79 80 81 82 84 86 88-ఎ 86-బి 86-ఇ 86-ఎస్ 88 98 204 10 12 17 23 28 32 33 34 45 48 51 52 53 57 59 62 64 66 68 69 72 75 79 82 84 96 97 98 99 306 11 13 16 17 22 27 29 34 43 48 51 56 59 61 63 66 69 71 73 78 80 85 87 88 406 13 18 19 21 27 28 31 32 33 45 47 53 59 67 76 83 84 87 91 94 96 501 02 03 04 07 08 15 19 28 41 42 44 47 49 50 52 54 55 56 62 65 68 69 86 94 95 604 10 13 15 18 23 26 27 29 33 45 50 53 63 64 68 71 72 74 75 77 78 80 నుంచి 83 87 90 04 06 07 702 04 05 12 14 22 30 33 34 38 39 47 63 68 69 71 78 87 88 90 97 805 07 13 15 16 17 20 21 23 24 27 33 38 40 53 54 68 69 75 84 85 94 900 05 08 09 15-ఎ 24 28 34 44 50 65 66 70 75 76 80 84 90 91 92 96

1001 03 04 07 13 19 27 33 39 40 41 53 54 91 92 95 96 100 03 04 05 06 12 14 16 24 58 63 66 67 70 71 74 96 98 200 07 10 12 13 14 15 18 23 30 42 49 51 56 57 60 61 67 80 88 89 308.

వెర్వేరుగా కూర్చొన్న పరీక్షలు (కంపార్ మెంటల్)

10 11 13 18 33 43 49 50 51 54 67 84 91 107 13 17 20 27 29 31 43 54 57 నుంచి 61 64 66 67 72 74 76 78 83 86 86-ఎ 86-బి 89 202 03 06 08 09 13 14 18 19 20 24 27 31 35 38 47 61 65 71 93 310 12 25 32 37 55 60 65 72 77 84 89 92 425 30 34 42 44 65 66 68 74 89 92 510 12 26 32 33 43 45 76 80 82 89 91 601 09 14 17 20 24 31 35 39 40 51 57 84 89 703 19 37 40 41 48 50 82 83 801 30 49 57 63 70 93 95 96 910 20 29 36 41 46 48 54 59 61 69 97 99.

1040 47 58 59 62 86 110 40 41 53 56 61 64 91 94 95 201 04 08 17 27 31 32 36 40 69 96.

పేపర్-1 లో మాత్రమే

1 2 12 17 24 28 52 76 78 86 112 18 63 239 318 26 40 52 54 57 64 68 74 79 86 93 95 97 98 410 12 621 46 65 66 69 70 79 92 93 95 98 761 65 66 72 75 89 802 09 14 26 911 14 17 19 21 25 26 27 40 47 57 67 71 77 79 93 1000 02 05 12 16 17 31 32 42 43 44 46 56 57 60 64 66 68 69 70 77 79 82 87 88 93 98 102 07 08 09 10 13 15 22 29 30 37 55 75 97 99 202 21 35 52 53 59 62 63 72 73

రెండవ పేపర్లో మాత్రమే ఉత్తీర్ణులైనవారు

4 16 22 23 29 38 39 62 68 74 90 102 34 36 42 50 62 70 77 85 86-డి 90 92 93 94 95 96 99 201 11 15 21 22 25 36 40 42 43 46 54 58 63 73 74 76 80 87 89 91 92 95 300 02 09 15 19 20 33 36 44 49 76 83 404 04 20 22 24 26 35 41 43 46 49 50 51 52 55 56 62 63 69 70 71 73 75 77 79 80 82 85 90 95 98 99 500 05 06 11 16 17 20 23 27 30 34 38 39 46 48 51 53 59 64 70 72 77 78 79 84 88 99 607 08 27 41 42 52 54 55 56 58 59 61 62 86 701 08 16 21 23 26 29 31 32 36 42 43 44 45 51 52 74 77 81 86 92 96 804 11 25 28 37 39 41 43 45 46 47 51 58 62 64 65 74 76 81 87 88 90 91 98 902 04 06 12 13 16 38 41 63 74 78 81 82 86 1008 10 14 25 26 36 85 134 36 42 45 46 52 54 62 72 73 76 77 82 85 87 90 216 50 97 1300 05

తరువాత పరీక్ష 1972 అక్టోబరులో జరుగుతుంది ఫీజు ఏవీ లేకుండా 2-6-1972 లోగా చెల్లించాలి. ఫైన్‌తో అయితే ఆఖరి తేదీ 9-6-1972. 16-6-72 నాటికి అప్లికేషన్లు పూర్తిచేసి పంపాలి. ఈ తేదీల తరువాత పంపించే దరఖాస్తులు ఆమోదించబడవని డిపార్ట్‌మెంటు ఎగ్జామినేషన్స్ కమిషనర్ కార్యాలయం అయింటి సెక్రటరీ ఎస్. రాజ్యలక్ష్మి కోరారు.

నేడే చూడండి!

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

సంపూర్ణ రామాయణము

లక్ష్మీ ఫిలింస్ ఈస్ట్‌మన్ కలర్

నేటి ఆర్థిక నామాజిక పరిస్థితులపై గొప్ప సమాధానం!!!

నిత్యకళ్యాణి ఫిలింస్ సమర్పించు

జీరాంత్

తొలిచిత్రమే కలర్

తప్పక చూడండి!

విజయవాడ: శోభనాచలం 70 MM. A/C

వైజాగ్: మనోరమ (టిక్స్)

పెద్దలకు మాత్రమే!

రామకృష్ణా ఫిలింస్

ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు

డా॥ రాయ్ (Govt. Regd.)

సెక్స్ స్పెషలిస్టు

(గుప్త రోగ వివరణ వివరములు) సంప్రదించు వేళలు: ఉ॥ 8-1, సా॥ 4-9-30

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

శ్రేష్ఠమైన

ఆర్. కె. లిక్కర్స్‌కు

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా మరియు రాయలసీమ జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

ఆసక్తి కలవారు పూర్తి వివరములతో వ్రాయండి.

ఆర్. కె. డిస్టిల్లరీస్

9-4-1U, టోలి చౌకి, హైద్రాబాద్-28

ఫోను: 31394

జయంతి

మీ సరకుల్ని

ప్రయాణ సౌకర్యానికై పరే అయిజేస్తుంది

ఆధునికమైన బల్క్ క్యారియర్లు, టాంకర్లు, ఓర్/ఆయిల్ క్యారియర్లు, ఇంకా సరకులను తీసుకు వెళ్ళే ఓడలతో



జయంతి షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్

కిపాడ్ మేన్షన్ నెం. 1, 42, కొలాబా కాజ్‌వే, బొంబాయి-1

టెలిఫోన్: 214334 (5 లైన్లు) టెలిగ్రామ్స్: అదిజయంత

మేనేజింగ్ ఏజెంట్లు:

వి పట్నింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

విపణి వీధి

విజయవాడ

విజయవాడ, ఏప్రిల్ 17—

బులియన్ మార్కెట్

వెండి 1 కి. గ్రా	525.00
వెండి 10 గ్రా.	5.30

కొబ్బరి రాయలు (1000)

విజయవాడలో	(కొత్తవి)	380.00
	(పాతవి)	440.00
పాలకొల్లులో	(కొత్తవి)	320.00
	(పాతవి)	400.00
అమలాపురంలో	(కొత్తవి)	340.00
	(పాతవి)	400.00

ధాన్యం

అక్కులు	100 కి. గ్రా.	69.33
నెంబర్లు		76.00

బియ్యం

అక్కులు	100 కి. గ్రా.	107.00
నెంబర్లు		122.00

అపరాలు

కందులు		113.00
మినుములు	(కొత్తవి)	200.00
పెసలు	(కొత్తవి)	141.00
శనగలు		103.00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, ఏప్రిల్ 17—

వేరుశనగపప్పు		132.00
వేరుశనగపప్పు	(సమ్మరీ క్రాప్)	—
వేరుశనగనూనె		355.00
వేరుశనగపిండి		38.00
ఆముదం నూనె		265.00

నేడే చూడండి!

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

సంపూర్ణ రామాయణము

లక్ష్మీ ఫిలింస్ ఈస్ట్‌మన్ కలర్

రేపే విడుదల!

మ్యాటినీతో ప్రారంభం!

ఈ దిగువ కేంద్రములలో

శ్రీ లక్ష్మి టాకీస్	—	విజయవాడ
శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్	—	గుంటూరు
ప్రభాత్ టాకీస్	—	విశాఖపట్నం
వెంకటేశ్వర టాకీస్	—	విజయనగరం
వెంకట నాగదేవి పిక్చర్‌ప్యాలెస్	—	రాజమండ్రి
లక్ష్మీ టాకీస్	—	కాకినాడ
శేషమహల్	—	నెల్లూరు
శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్	—	ఏలూరు
మారుతి టాకీస్	—	భీమవరం
కృష్ణశోర్ టాకీస్	—	మచిలీపట్నం
వీనస్ పిక్చర్ ప్యాలెస్	—	తెనాలి
శ్రీ బాలాజీ థియేటర్స్	—	గుడివాడ
శ్రీనివాస మహల్	—	శ్రీకాకుళం
వెంకటేశ్వర టాకీస్	—	తణుకు
శ్రీ జయలక్ష్మి టాకీస్	—	ఒంగోలు
మోహన్ థియేటర్స్	—	చీరాల
వెరైటి టాకీస్	—	కర్నూలు
రమేష్ థియేటర్	—	కడప
సంగమ్ థియేటర్	—	బళ్లారి
శ్రీ రఘువీర టాకీస్	—	అనంతపురం
ప్రతాప్ టాకీస్	—	తిరుపతి
బసంత్ టాకీస్	—	హైదరాబాద్
రీగల్ టాకీస్	—	హైదరాబాద్
అలంకార్	—	సికింద్రాబాద్
శ్రీ దురాకళామందిరం	—	వరంగల్
సుందర్ టాకీస్	—	ఖమ్మంమెట్టు

భరణి పిక్చర్స్

అంతా మనమంచికే

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:

పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ

నవయుగ

ఈ చిత్రం గురించి వివిధ భారతిలో ఈ రోజు రాత్రి 9-30 గంటకు ప్రత్యేక కార్యక్రమం వినండి

Printed and Publishedby K. L. N Prasad at Andhra Printers Ltd. Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao